# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12ఆదివారం29 డిసెంబర్2024

Digital Edition


## ఆప్ పథకాలు ఆపేందుకు కుట్ర...



ప్రజా గొంతుక డెస్క్ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) చీఫ్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై మండిపడ్డారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.ఈ నేపథ్యంలో ఆప్ పార్టీ ప్రతిపాదించిన పథకాలను ఆపేందుకు బిజెపి, కాంగ్రెస్‌లు కలిసి పని చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. తాజాగా ఆప్ ప్రతిపాదించిన సంక్షేమ పథకాలపై కాంగ్రెస్ నేత సందీప్ దీక్షిత్ ఫిర్యాదు చేశారు. దీంతో లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా విచారణకు ఆదేశించారు.కాగా, సందీప్ ఫిర్యాదుపై అరవింద్ కేజ్రీవాల్ శనివారం స్పందించారు. ఈరోజు జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..'ఢిల్లీ ఎన్నికలకు ముందు మహిళలు, వృద్ధుల కోసం ఆప్ ప్రతిపాదించిన పథకాలను ఆపడానికి కాంగ్రెస్, బిజెపి రెండు పార్టీలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. బీజేపీకి నేరుగా వ్యవహరించే ధైర్యం లేకపోవడంతో కాంగ్రెస్ నేత సందీప్ దీక్షిత్‌తో ఫిర్యాదు చేయించింది. ఆప్‌ను అడ్డుకునేందుకు ఈ రెండు పార్టీలు కలిసి పనిచేస్తున్నాయి' అని ఆయన అన్నారు. మరోవైపు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన తర్వాత మహిళలకు రూ.2,100, 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఉచిత వైద్యం అందిస్తామని అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. ఈ రెండు పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. 'ఇప్పటికే లక్షల మంది తమ పేర్లు నమోదు చేసుకున్నారు. దీనిపట్ల బీజేపీ భయాందోళనలకు గురవుతోంది' అని ఆయన విమర్శించారు.

## తెలంగాణ ఆర్టీసీ గుడ్ న్యూస్...




ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ఆర్టీసీ గుడ్ న్యూస్ తెలిపింది. సంక్రాంతి పండుగకు సొంతూరుకు వెళ్లేందుకు స్పెషల్ బస్ సర్వీసులు నడపనుంది. హైదరాబాద్ నుంచి సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లేందుకు రడీ అవుతున్నారు.ఇప్పటికే ట్రైన్ టిక్కెట్లు అన్నీ అయిపోయాయి. ఏది ఎలాగున్నా... చాలచామంది సంక్రాంతి పండుగను ఓన్ విలేజ్ లో సంబరాలు చేసుకుంటారు. హైదరాబాద్‌లో ఉండే ఏపీ ప్రజలు ముందే టికెట్లు రిజర్వేషన్ చేసుకుంటున్నారు. సీట్లు దొరకవనే ఉద్దేశంతో ముందే జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దీంతో రిజర్వేషన్‌కు రద్దీ పెరిగిందని టీజీఎస్ ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. పండుగ కోసం హైదరాబాద్ నుంచి ఏపీలోని పలు నగరాలకు ప్రత్యేక సర్వీసులు నడపనున్నట్టు తెలిపారు. సిటీ నుంచి విజయవాడ, గుంటూరు, రాజమండ్రి, విశాఖపట్నం, నెల్లూరు వంటి రూట్లలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని 3 వేలకు పైగా అదనపు బస్సులు నడపాలని ఆర్టీసీ భావిస్తున్నట్టు సమాచారం. పీలోని పలు నగరాలకు రైళ్లు అందుబాటులో ఉండడంతో దాదాపు సగం మంది రైళ్లల్లో వెళ్తారని ఆర్టీసీ అధికారులు అంచనా వేస్తున్నారు. పైగా ఏపీలోని సొంతూళ్లకు రైలు సౌకర్యం ఉన్న ప్రాంతాలకు జనం రైళ్లలో వెళ్లడం ప్రతీ ఏడాది కనిపించే ట్రెండే. అయినప్పటికీ గతేడాది రద్దీని దృష్టిలో ఉంచుకుని అందుకు అనుగుణంగా టీజీఎస్ ఆర్టీసీ స్పెషల్ సర్వీసులు నడిపేందుకు నిర్ణయం తీసుకుంది.



## తండ్రి కోసం సాంగ్..

### కేటీఆర్ కొడుకా మజాకా..!!

ప్రజా గొంతుక డెస్క్ బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ మనువడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొడుకు హిమాన్షు తనదైన శైలిలో ముందుకు సాగుతున్నాడు. ఇప్పటికే ఆయా రంగాల్లో సత్తాచాటుతూ వస్తున్నాడు హిమాన్షుహిమాన్షు వివిధ రంగాల్లో తనకు ఉన్న ప్రతిభను చాటాడు. అప్పుడప్పుడు సోషల్ మీడియాలో పాల్గొంటూ అందరి దృష్టిని ఆకర్షించాడు. అలాగే.. ఎన్నికల సమయంలోనూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా పనిచేశాడు. గతేడాది ఓ ఇంగ్లిస్ సాంగ్ పాడి అందరినీ ఆకట్టుకున్నాడు. ఇక.. తాజాగా తన తండ్రి కేటీఆర్ పట్ల ఉన్న ప్రేమను మరోసారి చాటాడు. ఏకంగా ఓ పాట పాడి ఆకర్షించాడు.

కేటీఆర్ బర్త్‌డే జూలైలోనే ఉంది. ఆ సందర్భంలోనూ హిమాన్షు ఓ పాట పాడాడు. యానిమల్ మూవీలోని 'నా సూర్యుడిని నా చంద్రుడిని' అనే పాటను రికార్డు చేసి వినిపించాడు. ఒరిజినల్ పాటకు ఏ మాత్రం తీసిపోకుండా చాలా అద్భుతంగా రీక్రియేట్ చేశాడు. ఆ పాటలో తండ్రితో తనకున్న జ్ఞాపకాల ఫొటోలను యాడ్ చేసి వీడియోను రూపొందించారు. ఆ పాటను కేటీఆర్ తన ఎక్స్ ఖాతా వేదికగా అభిమానులతో పంచుకున్నాడు. కానీ.. దానిని సంతృప్తికరంగా రిలీజ్ చేయలేదని చెప్పారు. తాను సైతం వారం క్రితం మొదటిసారి పాటను విన్నానని... హిమాన్షు గానం, పాటలోని సాహిత్యం అద్భుతంగా ఉందని కొనియాడారు.ప్రస్తుత కష్టతరమైన ఏడాదిలో తనకు దక్కిన ఉత్తమ బహుమతి అని కేటీఆర్ హిమాన్షును ప్రశంసించారు. తన గాత్రంతో ఉత్తమ బహుమతి అందించిన బింకుకి థాంక్స్ చెప్పారు. ఓ తండ్రిగా తాను ఎంతగానో గర్వపడుతున్నట్లు స్పష్టం చేశారు.

## జనవరి 1వ తేదీ నుంచి 'భూ భారతి చట్టం'




ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం 2025 జనవరి 1వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. ధరణి పోర్టల్ బాధ్యతలు చూస్తున్న టెర్రాసిస్ గడువు డిసెంబర్ 31వ తేదీతో ముగిసిపోనుండగా ధరణి పోర్టల్ కు కాలం చెల్లిపోనుంది.దీంతో భూభారతి పోర్టల్ ను నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ (ఎన్ఐసి) పూర్తి స్థాయిలో నిర్వహించనుంది. ధరణి పోర్టల్ పూర్తి వివరాలను ఎన్ఐసికి టెర్రాసిస్ బదిలీ చేయనుంది. ఇది పూర్తి కాగానే భూ రికార్డులపై ఫోరెన్సిక్ ఆడిటింగ్ నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే ధరణి అడ్డుపెట్టుకొని కొల్లగొట్టిన భూముల లెక్కలు తేల్చాలని ప్రభుత్వం భావిస్తోంది. ధరణి భూ కుంభకోణాల్లో ప్రభుత్వ పెద్దల పాత్రతోపాటు రెవెన్యూ కీలక అధికారుల పాత్రను గుర్తించనున్నారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని సుమారు రూ.2 లక్షల కోట్ల ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తుల పరం అయ్యినట్టుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం గుర్తించింది. ఒక్క హైదరాబాద్ పరిధిలో సుమారు 15వేల ఎకరాలను మాయమయినట్టుగా అధికారులు నివేదిక అందించారు. ఫోరెన్సిక్ ఆడిట్లో ధరణి లావాదేవీల హిస్టరీ ద్వారా ఈ విషయాలన్నీ వెల్లడి కానున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. ఫోరెన్సిక్ ఆడిట్ తర్వాత విచారణ కమిటీ వేసి దోషులను తేల్చే ప్రక్రియను వేగవంతం చేసే దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.



## సాగు చేసే భూమికే పెట్టుబడి సాయం

ప్రజా గొంతుక డెస్క్ సాగు చేసే భూమికే పెట్టుబడి సాయం ఇవ్వడం మా ఉద్దేశం అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.శనివారం రైతు భరోసాపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు డా.బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. సంక్రాంతి నుంచి రైతు భరోసా ప్రారంభించేందుకు అవసరమైన చర్యలపై మంత్రి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం అమలులో కచ్చితత్వం కోసం ఉపగ్రహ డేటా వినియోగించబోతున్నట్లు చెప్పారు. గ్రామాలవారీ సర్వే నంబర్ల వారీగా సాగు వివరాల సేకరణ చేపడుతున్నామన్నారు. వ్యవసాయ అధికారులు రైతుల పేర్లు నమోదు చేస్తున్నామన్నారు. రిమోట్ సెన్సింగ్ డాటా ఆధారంగా సాగు విస్తీర్ణం గుర్తించే యోచిస్తున్న నేపథ్యంలో సాగు విస్తీర్ణం అంచనా వేయగల కంపెనీల ప్రతినిధులతో మంత్రి చర్చలు జరిపారు.





# నీలం బాబురావు మృతి పట్ల దిగ్బంతి.వ్యక్తం చేసిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి.

వలిగొండ డిసెంబర్ 28 ప్రజా గొంతుక ప్రతినిధి.

వలిగొండ మండలంలోని గోపరాజు పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కీర్తిశేషులు నీలం బాబురావు అకాల మరణం పట్ల భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పార్థివ దేహం పై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో.సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ వలిగొండ మండల సిపిఎం కార్యదర్శి సిరిపంగి స్వామి..కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు.అనంతరెడ్డి నార్కట పల్లి. మాజీ సర్పంచ్ పుల్లెముల..అచ్చాలు గౌడ్..మాజీ ఎంపీపీ నూతి రమేష్. మార్కెట్ చైర్మన్. బీమా నాయక్ పాశం సత్తిరెడ్డి.కంకల కిష్టయ్య. బత్తిని లింగయ్య . కీసర్ల మహేందర్ రెడ్డి. తుమ్మల శ్రీనివాస్ బాతరాజు బాల నరసింహ.. గరిసె రవి టిఆర్ఎస్ నాయకులు కీసర్ల సత్తిరెడ్డి గాజుల అంజయ్య..బండారు నరసింహారెడ్డి.కాసుల వెంకన్న. బెల్లిదే నగేష్.. సహదేవ్. చిలకమర్రి కనకాచారి తదితరులు పాల్గొన్నారు..



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసినకొలన్ హన్మంత్ రెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన మొత్తాన్ని బాధితులకు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- , ల సీఎం సహాయనిధి మంజూరి చేయించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి. దుండిగల్ మున్సిపాలిటీ, 130 , 125, 126 డివిజన్ల లోని చెందిన వాసులు పి. సుజాత,వెంకమ్మ, క్రిష్ణ , షేక్ నూరిస్సా, శ్రీలత 60,000రూ, నరేష్ 40,000, రూ లలిత లకు 47,500/-మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు.అనంతరం మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, డా.ఆవిజే జేమ్స్, 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, గణేష్, బుయ్యని శివ,ఎస్ శ్రీధర్ రెడ్డి, పండరి రావు, ఎండీ లాయక్, సంతోష్ ముదిరాజ్, ప్రసాద్, నాగి రెడ్డి, హారి, నాగరాజు, ఉస్మాన్, రంగయ్య, షఫీ, భాస్కర్ రెడ్డి, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ రక్షా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవాలయాలకు పూజా సామాగ్రి వితరణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నాగార్జున సాగర్ నియోజక వర్గం:డిసెంబర్:28





నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం త్రిపురారం మండలం దుగ్గేపల్లి గ్రామంలో నెలవైయున్న శ్రీ రామలింగేశ్వర స్వామి, గణపతి మరియు ముత్యాలమ్మ దేవాలయాలకు మరియు కంపసాగర్ గ్రామం యస్సి కాలనీలో కొలువైయున్న ముత్యాలమ్మ తల్లి దేవాలయానికి ధర్మ రక్షా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధూప దీప నైవేద్యం కార్యక్రమం ద్వారా నిత్య పూజా సామాగ్రి వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫౌండేషన్ ఫౌండర్ అనుముల నవీన్ కుమార్ హాజరయ్యారు . వారు మాట్లాడుతూ దేవాలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందువు పైనా ఉందని, ప్రతి గుడిలో నిత్య పూజ జరగాలని, ఫౌండేషన్ ద్వారా ప్రతి గ్రామంలో ధూప దీప నైవేద్యం కార్యక్రమం నిర్వహిస్తామని, గ్రామస్తులు, గ్రామ పెద్దలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సలహాదారు కందుకూరి సైదులు, ఉపాధ్యక్షులు మేదరి సైదులు మరియూ త్రిపురారం మండల ప్రధాన కార్యదర్శి శివసాయి, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# బాక్స్ క్రికెట్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజవర్గం పరిధిలోని కూన కృష్ణా మహాలక్ష్మి నగర్, మెట్కాన్ గూడలో వివిఎం బాక్స్ క్రికెట్ ప్రారంభించిన కూన శ్రీశైలం గౌడ్.అనంతరం అక్కడున్న యువకులతో మాట్లాడుతూ... క్రీడల వల్ల యువకుల శరీరానికి వ్యాయామం జరుగుతుంది.. కాబట్టి ప్రతి ఒక్కరు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే తెలిపారు...ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు బుచ్చిరెడ్డి, నిర్వాహకులు వెంకటేష్,యాదయ్య ఆంజనేయులు, శ్రీనివాస్,నాగరాజు, శ్రీధర్,రఘుపతి రెడ్డి, రాధాకృష్ణ, ధనిష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులను ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకురావడం కోసం సీఎం కప్ క్రీడలు దొహధపడుతాయి : ఎమ్మెల్యే నాయిని



జెఎన్ఎస్ స్టేడియంలో జరుగుతున్న సీఎం కప్ క్రీడాలను పర్యవేక్షించిన ఎమ్మెల్యేలు,మేయర్,జిల్లా కలెక్టర్ ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:

రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించేందుకు చేపట్టినసీఎం కప్ -2024 క్రీడా పోటీల్లో భాగంగా జిల్లా స్థాయి పోటీలు శుక్రవారం రోజు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ మేరకు జె ఎన్ ఎస్ గ్రౌండ్స్ లో జరుగుతున్న బాలికల మరియు బాలుర హ్యాండ్ బాల్,సెపక్తక్రా క్రీడాలను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్దన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు,నగర మేయర్ గుండు సుధారాణి,కలెక్టట్ హనుమకొండ జిల్లా శ్రీమతి పి.ప్రవీణ్య,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ పర్యవేక్షణ చేశారు.హ్యాండ్ బాల్ క్రీడాకారులను పరిచయం చేసుకుని, క్రీడాను వీక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు..పట్టణ,గ్రామీణ యువతలోని ప్రతిభను వెలికితీయడం,ప్రతిభావంతులను రాష్ట్ర,జాతీయ స్థాయికి తీసుకెళ్లడం ద్వారా దేశానికి పతకాలు సాధించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీసి జాతీయ,అంతర్జాతీయ పోటీలకు సిద్ధం చేయడం కోసం సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,జిల్లా క్రీడాశాఖ అధికారి అశోక్,ప్రజా ప్రతినిధులు,అధికారులు,క్రీడాకారులు పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పిజెఆర్

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే నివాసం వద్ద పి జనార్దన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన శ్రీశైలం గౌడ్. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... పిజెఆర్ కార్మిక నాయకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రిగా పనిచేశారు.. ఖైరతాబాద్ నియోజకవర్గంలో నుండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి... అనునిత్యం ప్రజల కోసం పరితపించే నాయకుడు పిజిఆర్ అని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వారి సేవలను గుర్తు చేసుకున్నారు...ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగు నూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగు నూరి ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్ ఎం రాము గౌడ్, మాజీ సర్పంచ్ యాదిరెడ్డి, మాజీ సర్పంచ్ యాదగిరి, ముత్యం రెడ్డి, పరశు రాముల గౌడ్, కుమార్ యాదవ్, మల్లేష్ యాదవ్, కోటీశ్వరరావు, సదానంద్, రాహుల్, విజయ్ గౌడ్, సురేష్, వెంకట్ రెడ్డి, మురళి, నియోజకవర్గం ప్రజలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# " శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజా, ఇరుముడి" కార్యక్రమంలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 28 చిక్కిరి.శ్రీకాంత్





మహేశ్వరం మండలం తుమ్మలూర్ గ్రామంలో శ్రీ గంట వెంకట్ రెడ్డి "మాజీ ఉపసర్పంచ్ తుమ్మలూర్" ఆధ్వర్యంలో నిర్వహించిన" శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజా, ఇరుముడి" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి,కి అయ్యప్పస్వాములు స్వాగతం పలికి ఆ హరిహరపుత్రడు అయ్యప్పస్వామి తీర్థప్రసాదాలు అందజేసి షాలువ,మెమోంటోతో సత్కరించారు.సబితమ్మ మాట్లాడుతూ : - అయ్యప్పస్వామిలు మండలం రోజులు దీక్షలో నియమనిష్ఠలతో ఉండి మాలదరణలో ఉన్న రోజులను పండగల జరుపుకునే మీకు,అలాగే మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు ఆ అయ్యప్ప కృపాకటాక్షాలతో సుఖశాంతులతో వర్ధిల్లేలా చూడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బి.ఆర్.స్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు ప్రజలకి ఇబ్బంది కలిగించేలా ప్రవర్తించిన చర్యలు తప్పవు.

రౌడీ షీటర్స్, ట్రబుల్ మాంగార్స్ కి కౌన్సిలింగ్ నిర్వహించిన మంచిర్యాల డిసిపి భాస్కర్
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల





శనివారం డిసిపి ఏ.భాస్కర్ ఐపీఎస్ డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో ఏలాంటి చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పలకూడదని, ప్రజలను ఇబ్బందులు కలుగవద్దని ముందస్తు చర్యల్లో భాగంగా మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్స్ ట్రబుల్ మాంగర్స్ పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించినారు ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ...ఈ నూతన సంవత్సర వేడుకలు ప్రజలు అందరూ జరుపుకోవడం కోసం, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా మీ వలన ప్రజలు ఇబ్బందులు పడకుండా మీరు మీ కుటుంబ సమేతంగా తమ తమ ఇళ్లలో సంతోషంగా, చట్టబద్ధంగా నిర్వహించుకోవాలని షీటర్స్, ట్రబుల్ మంగర్ లను డీసీపీ హెచ్చరించారు. వేడుకల వేళ మద్యం సేవించి నిర్లక్ష్యంగా మద్యం మత్తులో వేగంగా వాహనాలు నడపడం, ట్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయడం, దాడులకు, బెదిరింపులకు పాల్పడడం, రోడ్లపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురిచేసే వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని హెచ్చరించినారు ఈ సమావేశంలో మంచిర్యాల ఏ సి పి ఆర్ ప్రకాష్, పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోదరావు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, ఎస్సైలు పాల్గొన్నారు

# " అయ్యప్ప స్వామి సన్నిధి కోసం భూమి పూజా కార్యక్రమంలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 28 చిక్కిరి శ్రీకాంత్





మహేశ్వరం మండలం కేసీ తాండ గ్రామ పరిధిలోని కొత్వాల్ చెరువు కట్ట పై తెలంగాణ రాష్ట్రంలోని ఎత్తైన విగ్రహంగా పిలువబడే పరమేశ్వరుడి విగ్రహం ప్రక్కన కేసి తాండ గ్రామ అయ్యప్ప స్వామి భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న అయ్యప్ప సన్నిధి నిర్మాణం కోసం గౌరవ మాజీ మంత్రి వర్యులు మహేశ్వరం శాసనసభ్యురాలు శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి గారు శంకుస్థాపన చేశారు వచ్చే సంవత్సరం సన్నిధి అందుబాటులోకి తేవాలని మాజీ సర్పంచ్ మోతిలాల్ కి చెప్పారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం కేసి తాండ గ్రామ అయ్యప్పస్వామి భక్తులు,ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న చేవెళ్ల ఎంపీ కెవిఆర్ మరియు అందెల

ప్రపంచమంతా పేరుగాంచిన గొప్ప కాలజ్ఞాని వీరబ్రహ్మేంద్రస్వామి – ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సకల జనుల హితం కోరిన గొప్ప సంఘసంస్కర్త పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి – శ్రీరాములు అందెల ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 28 చిక్కిరి శ్రీకాంత్



మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని జిల్లెలగూడ కట్టపై నూతనంగా ఏర్పాటు చేసినటువంటి శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గారి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, బిజెపి పార్లమెంట్ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.... వీరబ్రహ్మేంద్రస్వామి కేవలం కాలజ్ఞాన తత్వాలను బోధించిన యోగి కాదు, అంతకు మించి గొప్ప సంఘసంస్కర్త, హిందూ ధర్మ పరిరక్షకులు అని అన్నారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ సకల జనుల హితం కోరిన గొప్ప సంఘసంస్కర్త, విపత్తులో మునిగిన హిందూ సమాజాన్ని రక్షించడానికి ఆ విధాత సృష్టించిన హిందూ ధర్మ రక్షా కవచమే శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గారు అని, ఈ సందర్భంగా స్వామి వారిని స్మరించుకుంటూ మనమందరం సమసమాజం బాటన నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్ రెడ్డి, కార్పొరేషన్ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, విగ్రహ కమిటీ అధ్యక్షులు, కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి, స్థానిక కార్పొరేటర్లు కరుణానిధి, చెవ్వ శ్రవణ్, అనిత ప్రభాకర్ రెడ్డి, గౌరీ శంకర్, బిజెపి ప్రధాన కార్యదర్శులు గాజుల మధు, సోమేశ్వర్, కార్పొరేషన్ ఉపాధ్యక్షులు విక్కీ సాగర్, బీజేవైఎం నాయకులు అమరేందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు నాగరాజ్, ఉత్సవ కమిటీ సభ్యులు, విశ్వకర్మ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలు సంస్కార నిలయాలు-మురళి గురు స్వామి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నాగార్జున సాగర్ నియోజక వర్గం: డిసెంబర్:28



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం కొట్టాల గ్రామంలో ధర్మరక్ష ఫౌండేషన్ నిర్వహిస్తున్న దేవాలయాలకు ధూప దీప నైవేద్యం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమాన్ శక్తి జాగరణ సమితి రాష్ట్ర అధ్యక్షులు మురళి రాయప్రోలు గురుస్వామి, మరియు ఫౌండేషన్ అధ్యక్షులు అనుముల నవీన్ కుమార్, హాజరయ్యారు. ఈ సందర్భంగా మురళి గురుస్వామి మాట్లాడుతూ, దేవాలయాలు సంస్కార నిలయాలని, అటువంటి దేవాలయాలను రక్షించుకోవడం ప్రతి ఒక్క హిందువు బాధ్యత అని అన్నారు. అహల్య నది మధ్యలో వెలిసిన గంగ సహిత శ్రీ స్వయంభు భ్రమరాంబ మల్లికార్జున స్వామి చాలా మహిమాన్వితుడని అటువంటి స్వామివారిని శని త్రయోదశి నాడు దర్శించుకోవడం మనందరి పూర్వజన్మ సుకృతం అని, ధర్మ రక్షా ఫౌండేషన్ వారు నాకు ఈ అవకాశం కల్పించినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ యొక్క క్షేత్రంలో ధర్మ రక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్య పూజలు కొనసాగాలని ఇంతటి మహత్కార్యాన్ని నిర్వహిస్తున్న ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ క్షేత్ర పూజారి అయిన చింతకాయల మల్లికార్జున, చాలా అదృష్టవంతుడని ఈ యొక్క క్షేత్రంలో ప్రతినిత్యం పూజలు జరగాలని భజన కార్యక్రమాలు జరగాలని, ఇది ఒక యజ్ఞం లా కొనసాగాలని ఆకాంక్షించారు. అనుముల నవీన్ కుమార్ మాట్లాడుతూ ధర్మ రక్షా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని ఆరు మండలాలలో మండలానికి ఒక గ్రామాన్ని ఎంచుకొని, ధూప దీప నైవేద్యానికి నోచుకోని దేవాలయాలను పునర్వైభవంలోకి తేవాలని సంకల్పించి ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ యొక్క కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి విస్తరించి మూతబడిన దేవాలయాలకు పునర్వైభవం తేవడమే ఫౌండేషన్ యొక్క లక్ష్యం అని ఇందుకు గాను ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సలహాదారు కందుకూరి సైదులు ఉపాధ్యక్షులు మేదరి సైదులు, చింతకాయల అంజి, ట్రెజరర్ కడమంచి నగేష్, గ్రామ పెద్దలు బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, బొమ్మిశెట్టి రాంబాబు,దుండిగల వెంకటేశ్వర్లు, చింతకాయల మల్లికార్జున,తోట నారాయణ, బండారు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపులి నాగారం గ్రామంలో సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జెండా ఆవిష్కరణ

భారతదేశంలో వామపక్ష లౌకిక ప్రజాస్వామ్య శక్తులు ఏకం కావాలి...సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 28 చిక్కిరి.శ్రీకాంత్





రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రం పెద్దపులి నాగారం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాల ఉత్సవాల సందర్భంగా మహేశ్వర%శీ% మండలం నాగారం గ్రామంలో పార్టీ మండల కార్యదర్శి పల్నాటి యాదయ్య ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ, సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై మాట్లాడుతూ భారతదేశంలోని వామపక్ష లౌకిక ప్రజాస్వామ్య శక్తులను ఐక్యం చేసి కేంద్రంలో నరేంద్ర మోడీ బిజెపి నాయకత్వంలోని ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక, మతోన్మాద విధానాలపై ఐక్య ఉద్యమాలు చేపట్టాల్సిన తక్షణ కర్తవ్యం ఉన్నది అని ఆయన ప్రజానీకానికి పిలుపునిచ్చారు. నేడు దేశంలో మత, జాతి, కుల, వైరుధ్యాల, కార్పోటు సంస్థలు అంతులేని దూపిడి నేపథ్యంలో సమగ్రత సమైక్యత, సౌభ్రతత్వం సమానత్వంతో కూడిన లౌకిక ప్రజాస్వామ్య భారత కొరకు నిలకడగా ఉద్యమిస్తుందని అన్నారు. ప్రజల ఉజ్వల చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. వివిధ సంస్కృతులు భాషలు, మతాలు కలిగి భిన్నత్వంలో ఏకత్వం, ఏకత్వంలో భిన్నత్వం కలిగిన వసుదైక కుటుంబం. భారత్ మహోజ్వాల చరిత్ర కలిగిన భారత్ ను కాపాడుకోవడంలో అహర్నిశలు కృషి చేస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి బి దత్తు నాయక్, మండల నాయకులు పి దేవేంద్ర గౌడ్, రాములు, రాజు, కలమ్మ, పుష్పమ్మ, రాణి, యాదమ్మ నరసింహ కోటయ్య తదితరులు పాల్గొన్నారు

# బిసి బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియామకం

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



తెలంగాణ బిసి బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గా రంగారెడ్డి జిల్లా చెందానగర్ చెందిన పోతుల మల్లేష్ ను నియమించడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జనగణనలో కుల గణన కోసం పోరాడాలని అందుకోసం సిడబ్ల్యూసి తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కర్ణాటక రాష్ట్ర బెలగావి సమావేశంలో సూచన చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ బిసి బహుజన సంక్షేమ సంఘం హర్షం వ్యక్తం చేస్తున్నదని స్వాతంత్రం వచ్చిన నాటి నుండి గత పాలక ప్రభుత్వాలనింటికి బిసి కులగణన చేయాలని రాష్టంలోని బిసి సంఘాలు కుల సంఘాలు ఆయా ప్రభుత్వాలకు వినతి పత్రాలు ఇస్తూ వివిధ నిరసన కార్యక్రమాలు చేసిన పట్టించు కోలేదని మొన్న జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో జనగనణలో బిసి కులగణన చేస్తామని చెప్పి కులగణన మొదలు పెట్టిందని అలాగే బిసి లకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్ లు కల్పిస్తామని కామారెడ్డి సభలో చెప్పడం జరిగిందని బిసిలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ లు కల్పించాలని ముఖ్య మంత్రిని కోరుతున్నామని అన్నారు. అనంతరం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతుల మల్లేష్ కు నియామక పత్రం అందచేసి తమ కుల సంఘంలో బిసి కుల సంఘాలలో ఉన్న కులాలకు అతీతంగా చైతన్య పరుస్తూ హక్కుల సాధన కొరకు తన వంతు కృషి చేస్తున్న పోతుల మల్లేష్ ను గుర్తిస్తూ ఈ పదవిలో అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా పోతుల మల్లేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర పదవి ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్ తెలంగాణ కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆకారపు మోహన్ తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్ తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లపు సమ్మయ్య తెలంగాణ రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నూతనకంటి ఆనందం తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోజు బిక్షపతి తెలంగాణ అరెకటిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంబీకార్ అశోక్ తెలంగాణ మేదరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోర్రీగల శ్రీనివాస్ తెలంగాణ నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాసమళ్ళ బాలకృష్ణ,తెలంగాణ సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తిపిరిశెట్టి శ్రీనివాస్ తెలంగాణ గంగిరెద్దుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిడ్డి కనకయ్య తెలంగాణ దొమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆరె రాములు తెలంగాణ పూసల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు దాసరి సంఘం అధ్యక్షులు కాజిపేట వెంకటరామ్ నర్సయ్య యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకల కేదారి యాదవ్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బయ్య స్వామి,లీగల్ అడ్వైజర్ ప్రతాపగిరి బిక్షపతి గంగపుత్ర సంఘం నాయకులు బర్కం రాంమోహన్ చింత నాగరాజు ఏనుగుతల యాదగిరి ప్రతాపగిరి గోవర్ధన్ కు కృతజ్ఞతలు తెలిపారు.



# నిజాంపేట్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 15వ డివిజన్ లో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గాజుల సుజాత పత్తి కుంట చెరువు వద్ద దోబీ ఘాట్ నిర్మాణము, క్రిస్టియన్ గ్రేవ్ యార్డ్ లో ప్రహరీ గోడ, బోర్ వెల్ వసతి, ఎస్ ఆర్ జూనియర్ కాలేజ్ నుంచి సాయిబాబా దేవాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణము, చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు వంటి వసతులను కల్పించాలని ఎమ్మెల్యే ను కోరారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో ఎంతో అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో మౌలిక వసతుల కల్పనకు అధిక నిధులు కేటాయించి కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాము. క్రిస్టియన్ ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించి వెంటనే పనులను చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కమిషనర్ షాప్ ఇవ్వాలి, డిప్యూటీ ఎమ్మార్వో ప్రభుదాస్, బిఆర్ఎస్ పార్టీ ఎన్ఎంసి అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు బాలాజీ నాయక్, రవికిరణ్, ఆగం రాజు, బొబ్బ దేవి చందు ముదిరాజ్, ఏఈ ప్రవీణ్, వాటర్ వర్క్స్ డీజీఎం చంద్రమౌళి, మేనేజర్ సౌమ్య, ఎన్విరాన్మెంటల్ ఏఈ సూకృతా రెడ్డి, సర్వేయర్ లక్ష్మి, వివిధ శాఖల అధికారులు , పలు డివిజన్ల అధ్యక్షులు, స్థానిక నాయకులు, స్థానిక బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మధుసూదనాచారి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 28 చిక్కిరి. శ్రీకాంత్





మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ చందనం చెరువు సమీపంలో శ్రీమద్విరాట్ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహం ఆవిష్కరించిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మధుసూదనాచారి ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాలజ్ఞానాన్ని బోధించిన మహా యోగి, ఆత్మజ్ఞాన ప్రబోధకులు, ప్రపంచానికి తత్త్వబోధ చేసిన జగద్గురువు . వైఎస్ఆర్ జిల్లా లోని కందిమల్లయ్యపల్లెలో చాలాకాలం నివసించి కాలజ్ఞానం రచించి సా.శ. 1693లో సజీవ సమాధి నిష్ఠనొందినారు. శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామివారి వలన ప్రసిద్ధి పొందుట చేత కందిమల్లయ్యపల్లె తర్వాతి కాలములో బ్రహ్మంగారిమఠంగా ప్రసిద్ధి చెందింది. ప్రపంచంలో ఏ వింత జరిగిన ఇది వీరబ్రహ్మేంద్రస్వామివారు తన కాలజ్ఞానంలో ఆనాడే చెప్పారు అంటూ ప్రజలు గుర్తుకు తెచ్చుకుంటూ ఉంటారు. కాలజ్ఞానంలో చెప్పినవన్నీ జరిగాయి, జరుగుతున్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్, డిప్యూటీ మేయర్, కమిషనర్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు మరియు అనుబంధ సంఘాల అధ్యక్షులు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పాలనలోప్రజా ప్రభుత్వం 16వ వార్డు ఇన్చార్జి శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 28 నర్సంపేట

నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు 16 వ వార్డు లో (1.65) కోటి అరవై అయిదు లక్షల నిధులతో అభ్యస్ స్కూల్ ఏరియా లోని వివిధ విధుల లోని సైడ్ కలువలకు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ 16 వ వార్డ్ ఇన్చార్జి బాణాల శ్రీనివాసు ఈ సందర్భంగా బాణాల శ్రీనివాసు మాట్లాడుతూ నర్సంపేట పట్టణం మరియు 16 వ వార్డ్ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తు,వేగవంతంగా అభివృద్ధి పనులను చెపిస్తున్న ఎమ్మెల్యేదొంతి మాధవరెడ్డి కి 16 వ వార్డ్ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గండి గిరి గారు, ఎలిష,రామగిరి రాజు,సముద్రాల రాజు,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో ఈసీసీఈ డే(ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ డే).

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 28 :



మెదక్ జిల్లా.శివంపేట మండలంలోని కొత్తపేట అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ సంతోష ఆధ్వర్యంలో ఈసీసీ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లల యొక్క అభివృద్ధి గురించి ఎలా ఉందో తెలపడం జరిగింది. ఏప్రిల్ డిసెంబర్ జూలై నెలలో మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు అభివృద్ధి పరిశీలన పత్రాలను తల్లిదండ్రులకు అందజేయడం జరుగుతుంది. ఈ అభివృద్ధి పరిశీలన ద్వారా ప్రతి అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లలు నిరంతర పరిశీలన చేయబడుతారు. పిల్లలు తమ సామర్థ్యాలను ఏ విధంగా పెంపొందించగలుగుతారు అనేది తెలియపరచడం జరుగుతుంది. పిల్లలు ఆట పాటల ద్వారా విద్యను నేర్చుకుంటారని మరియు పిల్లల యొక్క శారీరక మానసిక మేధో వికాసం భాష అభివృద్ధి సామర్థ్యాన్ని వెలికి తీయడం కోసమే ఈ కార్యక్రమం అంగన్వాడి కేంద్రాలలో చేస్తామనితెలిపారు. శివంపేటలోని ప్రతి అంగన్వాడి కేంద్రాలలో ఈసీసీ డే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు మరియు గ్రామ పెద్దలు హాజరైనారు. అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల జేఏసీ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శిగా పాలడుగు గండయ్య నియామకం.

హైదరాబాద్ డిసెంబర్ 28 ప్రజా గొంతుక డెస్క్తెలంగాణ ఉద్యమ కారుల జాయింట్ యాక్షన్ కమిటీ



గ్రేటర్ హైదరాబాద్ నగర విభాగం ప్రధానకార్యదర్శిగా పాలడుగు గండయ్య ను రాష్ట్ర కమిటీ అధ్యక్షులు.సుల్తానా యాదగిరి.నియమించడం జరిగినది శనివారం నియామక పత్రం అందజేశారు .అట్టి పత్రాన్ని %ఖజీూాజ% ప్రధానకార్యదర్శి తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి, వైస్ చైర్మన్ మంచాల వేంకట స్వామి, కోశాధికారి చెంద్రన్న ప్రసాద్, తెలంగాణ ఉద్యమ కళాకారుల వేదిక, అధ్యక్షులు డోలక్ యాదగిరి,గంగి రాజు,%జూ%.యాదగిరి,%ం%.రాజయ్య,%ఎ% . జగన్ నాథ్ తదితరులు పాల్గొన్నారు

# నేడు శివంపేట మండలంలోని పలు గ్రామాలలో విద్యుత్ అంతరాయం.

శివంపేట.ప్రజా గొంతుకు న్యూస్,డిసెంబర్ 28 :

మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని పలు గ్రామాల విద్యుత్ వినియోగదారులకు తెలియజేయునది ఏమనగా 33/11 కెవి పిల్లుట్ల సబ్స్టేషన్లో మరమ్మత్తులు కారణంగా పిల్లుట్ల, రత్నాపూర్, నాను తాండ గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుంది ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఇట్లు విద్యుత్ శాఖ తెలిపారు.



# పాఠశాలకు సౌండ్ సిస్టం విరాళం అందజేత.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,డిసెంబర్ 28 :

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్ర హైకోర్టు సీనియర్ అడ్వకేట్ గోమారం వాస్తవ్యులు అయిన శ్రీ వెంకట్ రెడ్డి శనివారం రోజున ప్రాథమికోన్నత పాఠశాల బిజిలిపూర్ కు దాదాపు 13 వేల విలువగల సౌండ్ సిస్టం ను పాఠశాలకు డొనేట్ చేయడం జరిగింది. వారికి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం
# భారత దేశానికి తీరని లోటు

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి క్రిష్ణ యాదవ్

దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామం లో భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్. చిత్ర పటానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాలు అర్పించారు. మాజీ సర్పంచ్ గందే రాములు,గుడిసె రాము మాట్లాడుతూ భారతదేశానికి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్. మరణం దేశానికి తీరనిలోటు అని అన్నారు.ఆర్థిక వేత్తగా .రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా. అర్థికమంత్రిగా.దేశంలో ఎన్నో సంస్కరణలకు దిశ నిర్దేశం చేసిన వ్యక్తి అని అన్నారు.డాక్టర్ మన్మోహన్ సింగ్. భారతదేశంలో అత్యంత గౌరవనీయులైన ఒకరు ఆర్థిక శస్త్రవేతగా ప్రస్థానం ప్రారంభించిన ఆయన 1991 లో ఆర్థిక సంస్కరణల ద్వారా దేశ ఆర్థిక వ్యూహాన్ని మారుస్తూ దేశాన్ని గ్లోబల్ మార్కెట్లోకి చేర్చడంలో కీలక పాత్ర పోషించారు ఉపాధి హామీ పతకాని తీసుకొచ్చి బడుగు బలహీన వర్గల ప్రజలకు ఉపాధి కల్పించడం,తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోసించడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ గందే రాములు,నర్సింహా రెడ్డి,బాల్ రాజ్,గుడిసె రాము,కుర్వ రమేష్,ఇంత్యాజ్, హైమద్,ముబెర్,మహేష్,కృష్ణ హరి లాల్ గ్రామస్తులు,తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రతిఘటన పోరాటాలను ముందుకు తీసుకు పోదాం!

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో భద్రాద్రి కోత్తగూడెం జిల్లా కేంద్రంలో ఉర్దుఘర్ ఫంక్షన్ హాల్లో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర నాయకులు అరెళ్ళి క్రిష్ణ అధ్యక్షతన రాష్ట్ర సభ నిర్వహించారు.రెండు న్యూడెమోక్రసీ ల వీలినం పేరుతో వైకే న్యూడెమోక్రసీ -ఎస్వీ, చిట్టిపాటి తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిచారు.వారు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని కమ్యూనిస్టు మేధావులు, విప్లవకారులు, ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.ఈ సభకు ముఖ్య వక్తగా హాజరైన సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ నాయకులు కా..అశోక్ గయాల్ మాట్లాడుతూ 1996 మరియు 2004 మహాసభలో పార్టీ ఆమోదించిన విధానాలకు వ్యతిరేకంగా విధానాలను రూపోందించుకున్న వైకే న్యూడెమోక్రసీ కా..చంద్రపుల్లారెడ్డి ప్రతిపాదించిన ప్రతిఘటన లైన్ కు తిలోదాకలు ఇచ్చిన వైకె న్యూడెమోక్రసీ కి న్యూడెమోక్రసీ పేరు పెట్టుకునే హక్కు లేదు. 2024 ఏరియా కమిటీ సమావేశం సందర్భంగా ఏరియా కమిటీ నిర్ణయాలకు జంకి గుంటూరులో పార్టీ బహిష్కరించిన నాదెండ్ల బ్రహ్మయ్య హత్యను అడ్డుపెట్టుకొని రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒక ముఠాగా పార్టీ నుండి బయటికి వెళ్లిన ఎస్వీ, చిట్టిపాటి లు రెండు న్యూడెమోక్రసీ ల విలీనం అని చెప్పుకోవడం సిగ్గు చేటు అని అన్నారు. వీరి కలయిక వైకే వర్గంలో, ఎస్వీ చిట్టిపాటి ల ముఠ చేరడం తప్ప రెండు పార్టీల వీలినం కాదని స్పష్టం చేశారు. కమ్యూనిస్టు విప్లవకారులు, మేధావులు, ప్రజలు అలోచించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అయ్యప్ప స్వామి మహా పడిపూజ మరియు ఇరుముడి పూజ మహోత్సవంలో పాల్గొన్న శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 28 చిక్కిరి.శ్రీకాంత్



మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ తుమ్మలూరు గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ గంట అర్పిత వెంకట్ రెడ్డి నిర్వహించినటువంటి శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మరియు ఇరుముడి పూజ మహోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ 41 రోజుల కటోర దీక్షతో పూజలు నిర్వహించి శబరికి బయలుదేరుతున్న స్వాములకు అయ్యప్ప స్వామి వారి దయ కృప ఉండాలని, అందరూ కూడా క్షేమంగా వెళ్లి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు మద్ది రామ్ రెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు గోల్కొండ రఘువీర్, సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, పాపిరెడ్డి, నరసింహా, మల్లయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# బిజెపి పార్టీలోనే యువతకు ప్రాధాన్యత - రాణా ప్రతాప్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 28 నర్సంపేట

నర్సంపేట నియోజకవర్గంలో బిజేపి పార్టీ లో చెన్నరావు పేట్ మండలం కాల్ నాయక్ తండ నుండి యువ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు అధ్వర్యంలో కాల్ నాయక్ తండ గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ యువ నాయకులు గుగులోత్ నరేష్, బానోత్ రవి, బానోత్ రమేష్ బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీలోనే యువతకు ప్రాముఖ్యత అన్నారు రాబోయే రోజుల్లో తెలంగాణలో అధికారం బిజెపిదే అని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనపై ప్రజల తరపున ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుని నర్సంపేట గడ్డమీద భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేద్దాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కొంకేస విగ్నేష్ గౌడ్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్ బిజెపి నాయకులు అబ్బరబోయిన రాజు, ప్రవీణ్, గార్లు పార్టీ నాయకులు, యువ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కప్ టోర్నమెంట్ కు తరలి వెల్లిన పెద్దపల్లి జిల్లా జట్టులు .



ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి

సీఎం కప్ సీనియర్స్ సాఫ్ట్ బాల్ టోర్నమెంట్ ఈనెల 28 నుండి 31 వరకు మెదక్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి టోర్నమెంట్ లో పాల్గొనే పెద్దపల్లి జిల్లా బాయ్స్ అండ్ గర్ల్స్ జట్లకు కిట్ల పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ సురేష్ ,తెలంగాణ టగ్ ఆఫ్ వార్ జాయింట్ సెక్రెటరీ ఆలేటి సంపత్ కుమార్, పెద్దపల్లి జిల్లా బేస్ బాలు సెక్రటరీ వాసు, పీఈటీలు వెంకటేష్, అంజన్ కుమార్,సునీత, పాల్గొన్నారు.ఈ పోటీలలో పాల్గొనే జట్ల వివరాలుబాయ్స్ టీం . బాలసాని శ్రీకాంతూ,సుజిత్ కుమార్, వినీష్ రావు, సంతోష్,ఫయాజ్, దేవాన్ష్, సంజయ్, చేతన్, పరిమల్, విష్ణువర్ధన్, అశ్వంత్ రెడ్డి, వరుణ్ సాయి, శ్రీ వర్ధన్.గర్ల్స్ టీం.శ్రీనిధి,మనస్వి,సహస్ర,తిరుమల,నివృతి,సాయి ప్రణవి, సాయి, కార్తిక,రిషిక,మని చందన, శ్రావణి, హరిణి,సిరి ప్రియాంక.

# చేసిందంతా చేసి కాంగ్రెస్ పార్టీ మీద నిందలు వేయడం మంచి పద్ధతి కాదు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



త్రిబుల్ ఆర్ ఉత్తరభాగం అలాట్మెంట్ రూపొందించింది టిఆర్ఎస్ బిజెపి ప్రభుత్వలేనని నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వల్కి దిలీప్ అన్నారు. ఇప్పుడు ఉద్యమం చేస్తున్న టిఆర్ఎస్ బిజెపి నాయకులు అప్పుడు ఎందుకు ప్రభుత్వాలను ప్రశ్నించలేదని అన్నారు.త్రిబుల్ ఆర్ లో రైతులు భూములు కోల్పోవడం బాధాకరమే కానీ రాజకీయ కోణంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇతర నాయకులపై విమర్శలు చేయడం సమంజసం కాదని అన్నారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వం కంటే ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం భారీగా నష్టపరిహారం పెంచిందని మరింత నష్టపరిహారం పెంపు కోసం అందరం కలిసి ప్రయత్నిద్దాం. కానీ త్రిబుల్ ఆర్ అలాట్మెంట్ కు కాంగ్రెస్ కారణం అంటూ విమర్శలు చేయడం సమంజసం కాదని అయన అన్నారు.

# మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలి జీవో నెం 51ని సవరించి, పెండింగ్ వేతనాలు చెల్లించాలి

జిల్లా కలెక్టర్ ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల ఆందోళన ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా






శనివారం సిఐటియు ఆధ్వర్యంలో తెలంగాణ గ్రామ పంచాయతీ అండ్ ఉద్యోగ సంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రెండు రోజు టోకెన్ సమ్మెలో భాగంగా జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించినారు ఈ సందర్భంగా పంచాయతీ యూనియన్ (సీఐటీయు) జిల్లా గౌరవ అధ్యక్షులు దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. ప్రజలకు ఎలాంటి అంటూవ్యాధులు, జబ్బులు రాకుండా అనారోగ్య బారిన పడకుండా ప్రజలకు సేవలు అందిస్తున్నారు. గత ప్రభుత్వం జివో 51 ని తీసుకొచ్చి, మల్టి పర్పస్ వర్కర్స్ విధానం ద్వారా కార్మికులపై పని భారం మోపుతూ బలవంతంగా పనులు చేపిస్తున్నారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించడం లేదు. దింతో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయి.జనాభా పెరుగుతున్న కొద్దీ అదనంగా కార్మికులను పెట్టారు.కానీ ఆన్లైన్ లో పేర్లు ఎక్కించలేదు.తక్కువ వేతనాలు ఇస్తూ పనులు చేపిస్తున్నారు.ప్రతి నెల వేతనాలు సక్రమంగా రాకపోవడంతో కుటుంబాన్ని పోషించుకోవడానికి ఇంటి అద్దెలు, పిల్లల చదువులకు, చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.అంతే కాకుండా గ్రామాల్లో అధికారుల వేధింపులు పెరిగాయి. పండుగలకు, ఆదివారం ఎలాంటి సెలవులు ఇవ్వడం లేదు. కావున ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలి. మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలి, వేతనాలు సక్రమంగా ప్రతి నెల చెల్లించాలి.జివో 60 ప్రకారం కేటగిరిల వారీగా వేతనాలు పెంచాలి. కార్మికుల వ్యక్తి గత బ్యాంకు అకౌంట్ లో వేతనాలు చెల్లించాలి. ప్రభుత్వం స్పందించి మా సమస్యలు పరిస్కారం చేయకపోతే ఆందోళన పోరాటాలు చేస్తామని డిమాండ్ చేస్తున్నాం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంబటి లక్ష్మణ్ సీఐటీయు నాయకులు, రామిళ్ళ రాయలింగు గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా కన్వీనర్, చిన్నయ్య జిల్లా కో కన్వీనర్, సాగర్, అవునూరి రాజలింగు,రాజన్న, సుధాకర్, బాణయ్య, బాపు, రవి, దుర్గ, అమ్మాయి, లక్ష్మి, యశోద, లత, మంగ, తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘం లో రైతులను నిండా ముంచుతునారు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి




వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరిపల్లి సొసైటీలో సొసైటీ చైర్మన్ గంటా దామోదర్ రెడ్డి దృష్టికి రైతులు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకునే పరిస్థితి లేదని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . ఓ పక్కన వర్షాలకు ఒక పక్కన పెట్టుబడి పెట్టిన ఆరుగాలం కష్టపడిన రైతుకు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో రైతుకు ప్రభుత్వం బోనస్ 500 రూపాయలు ఇస్తామని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల ఖాతాల్లో వేసి రైతులకు మేలు చేయాలనే సదుద్దేశంతో క్వింటాల్కు బోనస్ రూపంలో 500 ప్రకటించి రైతులను ఆదుకోవాలని మధ్య దళారీల బారిన పడకుండా సొసైటీలలో రైతు పండించిన ధాన్యం అమ్ముకోవాలని ఎలాంటి అక్రమాలు జరగకుండా చూస్తామని చెప్పిన నేపథ్యంలో రైతులు ప్రభుత్వం మాటలు నమ్మి సొసైటీలో నెల రోజులు వానలకు చలికి వణుకుతూ ఒక పూట తిని తినక ప్రతిరోజు వేసి చూస్తున్న రైతులకు సొసైటీలో కొంతమంది అక్రమార్కులు రైతుల వద్ద అడ్డగోలుగా దోచుకుంటున్నారని ఒక బస్తా 40 కేజలకు గాను బస్తా వెయిట్ తో కలిపి 41 కేజీల వేటు పెట్టాలని ప్రభుత్వ నిబంధనకానీ ఇక్కడ 43 కేజీలు వేట్ వేస్తున్నారు క్వింటాలుకు 6 కేజీల చొప్పున రైతుల వద్ద దోచుకుంటున్నారు దోపిడీ జరుగుతుందని సహకార సంఘం చైర్మన్ దృష్టికి ఎన్ని పర్యాయాలు రైతులు తీసుకెళ్లిన పెడచెవిన పెడుతున్నారని ఈ దోపిడిలో తానకు కూడా బాగాం ఉందని రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారుబూరుగు సూరయ్య రైతు 130 బస్తాలు సొసైటీకి విక్రయించారు ఈ మోసం ఏంటని అడిగినప్పటికీ సమాధానం చెప్పే పరిస్థితి లేదని గంతే ఎక్కడ చెప్పుకుంటావో చెప్పుకోమని బెదిరిస్తున్నారని, రైతులు తమ గోడు వెళ్ళబోసుకుంటున్నారు మంగ రాజాలు 80 బస్తాలు సొసైటీకి విక్రయించారు ఎవరు అడిగిన పట్టించుకునే పరిస్థితి లేదని రైతులు వేదన చెందుతున్నారు సొసైటీ వైస్ చైర్మన్ బూరుగు విజయ ఎన్నిసార్లు చైర్మన్ కు సీఈఓ కు చెప్పినప్పటికీ ఎవరు పట్టించుకునే పరిస్థితి లేదని వైస్ చైర్మన్ తన ఆవేదన వెల్లడించారు ఇప్పటికైనా తక్షణమే అధికారులు స్పందించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు లేనియెడల ఆందోళన చేస్తామని రైతులు హెచ్చరిస్తున్నారు

# రూ.95 లక్షల టాటా ఏఐయూ బీమా చెక్కు పంపిణీ చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

వైరాకు చెందిన లబ్ధిదారురాలికి అందజేత టాటా సంస్థ సేవలను కొనియాడిన రామసహాయం

ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం




వైరాకు చెందిన చెరుకుపల్లి సీతయ్య అనే ఓ ప్రైవేటు చిరుద్యోగి అక్టోబర్ నెలలో తన ఇంటి వద్ద ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై.. చనిపోగా అతడి కుటుంబానికి టాటా ఏఐయూ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన బీమా చెక్కును ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అందజేశారు. జెడ్పీ సెంటర్లో గల టాటా ఏఐయూ కార్యాలయానికి ఎంపీ రఘురాం రెడ్డి శనివారం వెళ్లి.. కంపెనీ ఉద్యోగులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తో కలిసి రూ. 95 లక్షల చెక్కును మృతుడి భార్య చెరుకుపల్లి శైలజకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ..టాటా కంపెనీ వారు ఇంత పెద్ద మొత్తంలో బీమా అందించి..బాధిత కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమని అన్నారు. రతన్ టాటాకు ఎంపీ నివాళి.. ప్రముఖ వ్యాపార దిగ్గజం రతన్ టాటా జయంతి సందర్భంగా..టాటా ఏఐయూ ఆఫీసులో టాటా చిత్రపటానికి ఎంపీ రామసహాయం పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. టాటా సంస్థ అంటే.. ప్రజలకు ఎనలేని నమ్మకం అని అన్నారు. వ్యాపారం, దాతృత్వంలో సాటి లేరని తెలిపారు. టాటా ట్రస్ట్ ద్వారా.. దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఇదే నమ్మకాన్ని, వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఉద్యోగులను కోరారు. ఈ కార్యక్రమంలో..: టాటా ఏఐయూ ఉన్నతాధికారి సురభి ముకుంద రామ, కాంగ్రెస్ నాయకులు స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, ఇతర అధికారులు, ఉద్యోగులు శ్వేత, వి.వినోద్ కుమార్, దేవరపు రమేష్, ఉప్పలయ్య, వరప్రసాద్, నాగేందర్ రెడ్డి, కే. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ మోసాల పై అప్రమత్తంగా ఉండాలి

ప్రొబేషనరీ ఎస్సై ఉమా ప్రజా గొంతుక డిసెంబర్ 28 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



ములకలపల్లి మండలంలో ఆన్లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి అని ప్రొబేషనర్ ఎస్సై ఉమా విద్యార్థులకు సూచించారు.మండల కేంద్రంలో గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సైబర్ క్రైమ్స్ పిల్లల అక్రమ రవాణా,మాదకద్రవ్యాల వినియోగం పై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు.గంజాయి వంటి మాదకద్రవ్యాలకు,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని దానికోసం కృషి చేయాలని సూచించారు.మహిళ విద్యార్థినుల రక్షణ కోసం షీ టీమ్స్ అందుబాటులో ఉన్నాయని విద్యార్థినులు,మహిళలు తమ యొక్క చరవానిలలో హాక్ ఐ యాప్ ను ఇన్స్టాల్ చేసుకోవాలని సూచించారు.దీని ద్వారా ఏదైనా ప్రమాదంలో ఉన్నప్పుడు పోలీసులకు సరైన సమయంలో సమాచారం అందడంతో రక్షింపబడతారు అని సూచించారు.వాటిని సద్వినియోగం చేసుకోవాలని అపరిచిత వ్యక్తులకు సోషల్ మీడియా ద్వారా వ్యక్తిగత సమాచారాన్ని లేదా ఫోటోలను పంచుకోవద్దని సూచించారు.దీని ద్వారా ఫోటోలను మార్ఫింగ్ చేసే అవకాశం ఉందని తెలిపారు.కార్యక్రమంలో సిస్టర్స్ నిర్మల రాజ్యం,పోలీస్ సిబ్బంది ప్రకాష్ రావు తిరుపతి కాన్వెంట్ సిబ్బంది పాల్గొన్నారు

# భాగ్యరధి జూనియర్ కాలేజ్ విద్యార్థుల గెట్ టుగెదర్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్






కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని భాగ్యరధి జూనియర్ కాలేజ్ 2024-2025 బ్యాచ్ 1వ,2వ సంవత్సరం విద్యార్థుల ఆధ్వర్యంలో ఎన్ ఆర్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్, గాంధీనగర్లో గెట్ టుగెదర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్, డైరెక్టర్ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు జీవిత లక్ష్యాలు కెరీర్ సాధన విజయవంతమైన జీవితాన్ని నిర్మించుకోవడానికి సరైన మార్గదర్శకత్వం అందించారు. ఇతర డైరెక్టర్లు విద్యార్థులకు పలు మేధోభరితమైన వ్యక్తుల విజయ గాథలను వివరించి ప్రేరణ నిచ్చారు.ముఖ్య అతిథులుగా నల్ల జై శంకర్ గౌడ్,రమేష్ బాబు,రామకృష్ణ,గోవింద రెడ్డి హాజరై విద్యార్థులు, సిబ్బందిని ప్రోత్సహిస్తూ స్ఫూర్తిదాయక ప్రసంగాలు చేశారు. రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన టాపర్లను ప్రత్యేకంగా సత్కరించి, వారి తల్లిదండ్రులను గౌరవించారు.ప్రతిష్టాత్మక ప్రోత్సాహకాలు:రాబోయే నీట్ 2025-2026 పరీక్షలో 5000 లోపు ర్యాంకు సాధించిన విద్యార్థులకు రూ. 25,000 నగదు బహుమతి అందజేయనున్నట్లు ప్రకటించారు. 1వ,2వ సంవత్సరం ఫలితాల్లో టాపర్గా నిలిచిన విద్యార్థులకు ఫీజు మాఫీ చేయనున్నట్లు తెలియజేశారు.సాంస్కృతిక కార్యక్రమాలు:కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మధ్యాహ్న భోజనం తర్వాత సాయంత్రం వరకు ఈ కార్యక్రమం సందడిగా కొనసాగింది.ఈ కార్యక్రమం విద్యార్థులలో కొత్త ఉత్సాహాన్ని నింపి, వారి విజయానికి దారితీసేలా మారిందని అందరూ అభినందించారు.

# డేటా ఎంట్రీ చేసిన యువతి యువకులకు దరఖాస్తుకి 35 రు" ఇవ్వాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో ఇంటింటికి సర్వే చేసిన దరఖాస్తులను డేటా ఎంట్రీ చేసిన యువతి యువకులకు దరఖాస్తుకి 35 రూపాయలు ఇవ్వాలని పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు ముసలి సతీష్ డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల ఉపాధ్యాయులతో ఇంటిటికి సర్వే చేపించిన దరఖాస్తులను డేటా ఎంట్రీ చేయడానికి చర్ల మండలంలో కాలిగా ఉన్న కొందరు నిరుద్యోగులకు చర్ల మండల అధికారులు ఒక్క దరఖాస్తు డేటా ఎంట్రీ చేస్తే 35 రూపాయలు ఇస్తామని 20 రోజులు వారితో డేటా ఎంట్రీ చేపించుకున్నారు. ఎంట్రీ చేపించుకొని 15 రోజులు అవుతున్న ఎటువంటి ఆదాయం ఇవ్వలేదు.ఈ విషయంపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ని కలుద్దామని వెళ్తే వారు లేరు ఈ సందర్భంగా పి వై ఎల్ ప్రగతిశీల యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు ముసలి సతీష్ మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ ని కలిసి అడిగితే వారు డేటా ఎంట్రీ చేసిన యువతి యువకులకు మేము ఏడు రూపాయల కంటే ఎక్కువ ఇవ్వము ఇష్టం ఉంటే తీసుకోండి లేకపోతే మానేయండి అని పక్క జిల్లాలో ఇచ్చినట్టు మేం ఎ మాత్రం ఇవ్వం అని ఏడు రూపాయల కంటే ఒక్క రూపాయి కూడా ఎగ్రస్టా ఇవ్వం అని అన్నారు. అవసరం ఉన్నంతసేపు ఇస్తామని మాట్లాడినవారు.ఇప్పుడు ఎందుకు ఇవ్వమని మాట్లాడుతున్నారు.వాడలో ఉన్నంతసేపు వాడ మల్లయ్య వాడ దాటినంక బోడి మల్లయ్య అనే విధంగా జిల్లా అధికారుల తీరు ఉందని వారన్నారు.కొత్తగూడెం జాయింట్ కలెక్టర్ పైన పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.మిగతా డబ్బులు ఆయన జేబు నింపుకున్నారేమో అని అర్థమవుతుంది ములుగు జిల్లా ఖమ్మం జిల్లాలో 35 రూపాయలు ఇచ్చారు దీనిపైన తక్షణమే జిల్లా అధికారి కలెక్టర్ స్పందించి 35 రూపాయలు ఇవ్వాలలి.

# పెద్దపల్లి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నసంతర్పణ.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్





సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రినగర్ లో అయ్యప్ప స్వామి మండపం వద్ద అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తదుపరి అయ్యప్ప స్వామి మాలధారులకు, భక్తులకు అన్నసంతర్పణ ఏర్పాటు చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.అయ్యప్ప గురు స్వాములు, మండప నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే అయ్యప్ప స్వామి నూతన సంవత్సరం క్యాలెండర్ లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మాజి ఎఎంసి ఛైర్మన్ సాయిరి మహేందర్ ,సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, మండల కమిటీ అధ్యక్షుడు చిలుక సతీష్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గురుస్వాములు పాల్గొన్నారు.

# విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు సాధనకై

డిఎస్పీ జిల్లా నాయకులు డి,విజయరామరాజు ఆమరణ నిరహార దీక్షను విరమింపజేసిన పోలీసులు

ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్ 28) సూర్యాపేట:



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్మ సమాజ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు, సాధనకై ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు డి, విజయరామరాజు రెండో రోజు చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షను శనివారం పోలీసులు విరమింపజేసి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజలందరికీ నాణ్య మైన ఉచిత విద్య, ప్రతి గ్రామంలో స్కూల్ కాలేజీ, నాణ్యమైన ఉచిత వైద్యం, ప్రతి గ్రామంలో ఆధునిక ఆసుపత్రి, అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యంతో ఒక ఎకరం వ్యవసాయ భూమి, 200 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్లను ప్రభుత్వం అమలు చేసేంతవరకు ఆమరణ నిరాహార దీక్షను కొనసాగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు సురేపల్లి సైదులు, సూరారపు రమేష్, అవి రెండ్ల నాగేంద్రబాబు, మల్లెపాక భాస్కర్, పేరాల శ్రీను, నిరంజన్ యాదవ్, పిడమర్తి నరేష్, మొండికత్తి అంబేద్కర్, కొవ్వూరి శేఖర్, చిప్పలపల్లి అనిదీప్,చిప్పలపల్లి నాగార్జున, మేరిగ అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు

# 37వ హైదరాబాద్ బుక్ ఫెయిర్ లో పాల్గొన్న దబ్బటి శేఖర్

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్




హైదరాబాద్ ఆర్టీసీ ఎక్స్ రోడ్ ఎన్టీఆర్ స్టేడియంలో 37వ హైదరాబాద్ బుక్ ఫెయిర్ -2024 సందర్భంగా సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ హైదరాబాద్ బుక్ ఫెయిర్ లో పాల్గొని ఈ సందర్భంగా దబ్బటి శేఖర్ మాట్లాడుతూ ఈ పుస్తకాల ప్రదర్శనలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని సమాజానికి ఉపయోగపడే ఎన్నో పుస్తకాలు ఉన్నాయని యువత చరవాణి కి పరిమితం కాకుండా పుస్తకాలు చదవాలని పుస్తకాల చదవడం వల్ల మనకు ఎంత జ్ఞానం పెరుగుతుందని 37వ హైదరాబాద్ బుక్ ఫెయిర్ -2024 ప్రజలు వినియోగించుకోవాలని దబ్బటి శేఖర్ కోరారు.

# మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు. ట్రాఫిక్ ఎస్ఐ రవికాంత్.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని ట్రాఫిక్ ఎస్ ఐ రవికాంత్ అన్నారు, శనివారం సుల్తానాబాద్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో ట్రాఫిక్ సిఐ అనిల్ ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పలు వాహనాలను ఆపి, వాహనాల పత్రాలను పరిశీలించారు, రాంగ్ రూట్లో ప్రయాణాలు నేరమని , వాహనదారులు రాంగ్ రూట్లో దొరికితే కేసులు నమోదు చేస్తామన్నారు.వాహనాలకు సంబంధించి అన్ని పత్రాలు కలిగి ఉండాలన్నారు, వాహనాలు నడిపేటప్పుడు మెల్లగా వెళ్లాలని, అతివేగంతో ప్రయాణిస్తే ప్రమాదాల బారినపడి కుటుంబ పరంగా , ఆర్థికపరంగా నష్టపోతారని అన్నారు , వాహనాలు జాగ్రత్తగా నడిపి గమ్యం చేరుకోవాలని వాహనదారులకు సూచించారు, ఎస్సై రవికాంత్ వెంట సిబ్బంది ఉన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం .

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్




లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జనవరి 2 న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ ప్రతినిధి మాటేటి సంజీవు కుమార్, పూసల సాంబమూర్తి,పిట్టల వెంకన్న,డిస్ట్రిక్ట్ చీఫ్ కో ఆర్డి నెటర్ వలస నీలయ్య తెలిపారు. కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీవాణి జూనియర్ కళాశాలలో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తారని, కంటి ఆపరేషన్ అవసరం ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్ సైతం నిర్వహిస్తారని, ఆపరేషన్ అవసరమైన వారు ఆధార్ కార్డు ,తెల్ల రేషన్ కార్డ్ తీసుకొని రావాలని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినిగా చేసుకోవాలని కోరారు.

# రతన్ టాటా స్మారక పురస్కారాన్ని అందుకున్న జర్నలిస్ట్ ఎల్లేష్



శేరిలింగంపల్లి ప్రతినిది, డిసెంబర్ 28 (ప్రజాగొంతుక) : రతన్ టాటా" జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం "రతన్ టాటా మెమోరియల్ అవార్డ్స్" పేరుతో "విద్య , వైద్య , సామాజిక , వాణిజ్య , పాత్రికేయ , సినీ సేవా రంగాలలో తమ సేవలందిస్తున్న సేవా తత్పరులను "రతన్ టాటా స్మారక పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమం హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ పాత్రికేయులు దేవులపల్లి అమర్ విచ్చేశారు. ఈ కార్యక్రమం ఈఫిల్ లైఫ్ ఆర్ట్ క్రాఫ్ట్%ఃడ% కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయ రంగంలో పనిచేస్తున్న ఎల్లేష్ చేస్తున్న సేవలను గుర్తించి అతనిని శాలువాతో సత్కరించి రతన్ టాటా స్మారక అవార్డును సీనియర్ పాత్రికేయులు దేవులపల్లి అమర్ అందజేశారు. ఈ పురస్కారాన్ని సీనియర్ పాత్రికేయులు దేవులపల్లి అమర్ చేతుల మీదుగా తీసుకోవడం ఎంతో గర్వంగా ఉందని జర్నలిస్ట్ ఎల్లేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సినీ, సామాజిక, సేవ, వైద్య, విద్యా, పాత్రికేయ, రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



# శ్రీ శ్రీ అయ్యప్ప స్వాముల సన్నిధాన నిర్మాణం మేరకు లక్ష రూపాయలు

సిరిగిరిపురం సన్నిధానం గురుస్వామి చిట్టే అంజయ్య
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 28 చిక్కిరి శ్రీకాంత్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని సిరిగిరిపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వాముల సన్నిధానం నిర్మాణ నిమిత్తం చిట్టి అంజయ్య గురుస్వామి లక్ష రూపాయలను మాజీ గ్రామ సర్పంచ్ కాసుల సురేష్ ఆధ్వర్యంలో లక్ష రూపాయలు అయ్యప్ప స్వామి సన్నిధానం నిర్మాణం కోసం ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# అన్విక మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పెద్దకోర్పోల్ గ్రామానికి చెందిన మన తెలంగాణ రిపోర్టర్ రాజులపాటి మురళి శృతి దంపతుల కుమార్తె అన్విక మొదటి పుట్టినరోజు కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మరియు నెక్కొండ బిఆర్ఎస్ మండల ,అధ్యక్షులు సంగని సూరయ్య, మాజీ జడ్పీటీసీ లావుడ్యా సరోజహరికిషన్ నాయక్, అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్, నెక్కొండ మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, నెక్కొండ మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, నెక్కొండ సొసైటీ వైస్ చైర్మన్ మెండే వెంకన్న, సోషల్ మీడియా ఇన్చార్జ్ మాతంగి రాజు, కర్ర బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ మహమ్మద్ పాషా, మాజీ సర్పంచ్ బాదావత్ రవి ,బక్కి కుమారస్వామి, కీర్తి నిత్యానందం, బొద్దుగొండ కుమార్, మరియు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పీజేఆర్ కు ఘనంగా నివాళులు



శేరిలింగంపల్లి ప్రతినిది, డిసెంబర్ 28 (ప్రజాగొంతుక) : కార్మిక నాయకుడు,పేదల పెన్నిధి,మాజీ సీఎల్పీ నేత,మాజీ మంత్రి పీజేఆర్ వర్ధంతి సందర్భంగా శనివారం ఖైరతాబాద్ లోని వారి విగ్రహానికి రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ.దుద్దిల శ్రీధర్ బాబు ,టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ .బొమ్మ మహేష్ కుమార్ ఏం ఎల్ సి బల్మూరి వెంకట్ , శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, పీజేఆర్ కుమార్తె.విజయ రెడ్డిలు పీజేఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వం ఆయనతో కలిసి ప్రజా సమస్యలపై పోరాడే అవకాశం, ఆయన అనుభవంతో చెప్పిన మాటలు అన్ని ఎల్లప్పుడూ గుర్తుంటాయని పేర్కొన్నారు.పీజేఆర్ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని,కార్మిక నాయకుడిగా వారు చేసిన సేవలు మరువలేనిదని,ప్రజలకోసమే తన జీవితాన్ని అంకితం చేశారని,ఆఖరికి ప్రజల మధ్యనే తుది శ్వాస విడిచారని గుర్తుచేశారు.పీజేఆర్ శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని పేదలకు అండగా నిలిచి ఇళ్ల పట్టాలు అందించిన ఘనత వారికే దక్కుతుందని,వారు ఆనాడు తీసుకున్న నిర్ణయాలు నేడు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిందని అన్నారు,వారి కృషి వల్లే నేడు నియోజకవర్గం పరిధిలోనే అతిపెద్ద క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేశారని అన్నారు.పిజేఆర్ కాంగ్రెస్ పార్టీ సీఎల్పి లీడర్ గా కార్మిక శాఖా మంత్రి గా పేద ప్రజలకు, ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధి లోని ప్రజలకు పక్క ఇల్లు అందించడం మొదలుకొని అనేక సమస్యలను ఆయన అసెంబ్లీ లో లేవనెత్తి, వాటి పరిష్కారానికి ఎంతో కృషి చేశారు... ఆయన పరమావధించి 17 సంవత్సరాలు అవుతున్న, ఇంకా ఆయనను గుర్తుచేసుకుంటూ, నాయకుడంటే పిజేఆర్ గారిలా పనిచేయాలని గుర్తుచేసుకోడంలోనే ప్రజల మనసులో ఆయన ఎంతలా చోటు సంపాదించుకున్నారో అర్థమవుతోందన్నారు.

# 2024 నల్గొండ జిల్లా నేర నివేదిక విడుదల చేసిన ఎస్పీ శరత్ చంద్ర పవార్..

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :నల్లగొండ: డిసెంబర్ :28

గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం లో నేరాలు-ఘోరాలు పెరిగాయి..2023 సంవత్సరం లో 7901 కేసులు నమోదు కాగా.2024 సంవత్సరంలో 8695 కేసులు నమోదు...2024 నేర నివేదిక వివరాలను మీడియాకు వెల్లడించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్..







# బిసికుల బాంధవుల ఆత్మీయ సమ్మేళనం

బిసి టైమ్స్ బీసీ సమాజ్
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 28 చిక్కిరి శ్రీకాంత్

బీసీ కుల బాంధవుల ఆత్మీయ సమ్మేళనం ప్రతినెల చివరి ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ హైదరాబాద్ లో జరిగే కార్యక్రమానికి బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు వ్యవస్థాపకులు, పల్నాటి నరేష్ నేత ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది బీసీ నాయకులు అందరూ కూడా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పల్నాటి నరేష్ నేత తెలియజేశారు

# కొప్పోలులో ఘనంగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు.



మండలంలోని కొప్పోలు గ్రామంలో కాటేపల్లి గిరి పంతులు రమ్యశ్రీ దంపతుల ఆధ్వర్యంలో లోక కళ్యాణం కోసం ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి వారి దివ్య కళ్యాణం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లాలో ఉన్న బ్రాహ్మణ వేద పండితులు, గ్రామ పెద్దలు ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు




# నల్లగొండలో తెలంగాణ రాష్ట్ర మహాసభల భారీ ర్యాలీలో పాల్గొన్న కెవిపిఎస్ నల్లగొండ జిల్లా కమిటీ బృందం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ: డిసెంబర్: 28

తెలంగాణ యుటిఎఫ్ తెలంగాణ రాష్ట్ర మహాసభల సందర్భంగా నల్లగొండలో నిర్వహించిన భారీ ర్యాలీలో రాష్ట్ర ప్రతినిధులకు పూలు చల్లుతూ స్వాగతం పలుకుతున్న కెవిపిఎస్ నల్లగొండ జిల్లా కమిటి బృందం పాల్గొన్నారు



# పీజేఆర్ కు శేరిలింగంపల్లి కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళులు

శేరిలింగంపల్లి ప్రతినిది, డిసెంబర్ 28 (ప్రజాగొంతుక) :

పేద ప్రజల నాయకుడు పీజేఆర్ అని మాజీ సీఎల్పీ లీడర్ దివంగత పి.జనార్ధన్ రెడ్డి వర్థంతి పురస్కరించుకుని శనివారం హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని గంగారాంలోని ఆయన విగ్రహానికి ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ లు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీజేఆర్ తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రాజకీయంగా ఎదగడానికి ముఖ్య నాయకులు పీజేఆర్ ముఖ్యపాత్ర పోషించారని,తెలంగాణ కోసం మరి ముఖ్యంగా అప్పటి ఖైరతాబాద్ నియోజకవర్గంలో భాగమైన శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి వారు చేసిన కృషిని/సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు టీ.కృష్ణ,టీపీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,మాజీ కౌన్సిలర్ సునీత ప్రభాకర్ రెడ్డి, ఊరిటీ వెంకట్ రావు, శేఖర్ ముదిరాజ్, కట్ల శేఖర్ రెడ్డి, చందానగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పుటూరి మధు కుమార్, గఫర్,నర్సింహ గౌడ్,విష్ణువర్ధన్ రెడ్డి,కాటికే రాజు,సౌందర్య రాజన్,దర్శన్,మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు నాగేష్ నాయక్,అల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు మారెళ్ల శ్రీనివాస్,సంగారెడ్డి,రాజు ముదిరాజ్,చిన్న,మురళి,ప్రవీణ్,సుధాకర్,కృష్ణ,యలమంచి ఉదయ్ కిరణ్,రవి కుమార్ గౌడ్,రామచందర్ గౌడ్,కార్తీక్ గౌడ్,లక్ష్మణ్,రూబిన్, మహేష్,గోపాల్ గౌడ్,యాదయ్య,వెంకట్ రెడ్డి,కంది చిన్న,ప్రవీణ్,రాజు, బుజేందర్, కన్నా, ఇస్మాయిల్,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాయి కిషోర్, నందు,సురేష్, నవీన్,సత్యరాజ్, అశోక్,నర్సింహ,వినోద్,సింహాచలం,శ్రీనివాస్ ముదిరాజ,కృష్ణ రెడ్డి,శశిధర్, శేఖర్, ప్రదీప్,చారి,సాయి,శంకర్ గౌడ్,జావీద్,భరత్ మహిళలు పార్వతి,ఎం.జయ,స్వాతి రెడ్డి,విజయలక్ష్మి,శాంత,శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# బాలకృష్ణ గురుస్వామి ని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



గోరక్ష మహాపాదయాత్ర చేస్తున్నటువంటి బాలకృష్ణ గురుస్వామి 25,వ తేదీన చౌటుప్పల పట్టణ కేంద్రానికి వచ్చిన సందర్భంగా ప్రమాదవశాత్తు గాయపడటం జరిగినది. గాయపడిన బాలకృష్ణ గురుస్వామి తంగడపల్లి రోడ్డు కింగ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఉన్నారు. మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో రామాలయ గుడి చైర్మన్ బొబ్బిళ్ళ మురళి గురుస్వామి, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహా గౌడ్, కామిశెట్టి భాస్కర్, చిలువేరు కృష్ణ పాల్గొన్నారు.



# అయ్యప్ప పడిపూజ లో పాల్గొన్న జవ్వాడి కృష్ణారావు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామంలో శనివారం రోజున అయ్యప్ప పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు అయ్యప్ప భక్తుడు జనార్ధన స్వామి నిర్వహించిన పడిపూజ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారావు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జువాడి కృష్ణారావుతోపాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ మాజీ ఎంపీటీసీ సభ్యులు అసిరెడ్డి రాజేశ%శీ%, ఇంద్రాల అశోక్ తదితరులు పాల్గొన్నారు



# పీజేఆర్ పేదలకు ఆరాధ్య దైవం : బద్దం కొండల్ రెడ్డి

శేరిలింగంపల్లి ప్రతినిది, డిసెంబర్ 28 (ప్రజాగొంతుక) :

శేరిలింగంపల్లి నియోజకవర్గం పాపిరెడ్డి నగర్ కాలనీలో పీజేఆర్ విగ్రహం వద్ద కాలనీ అధ్యక్షుడు బద్దం కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పీజేఆర్. 17వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బద్దం కొండల్ రెడ్డి మాట్లాడుతు పి. జనార్దన్ రెడ్డి పాపిరెడ్డి నగర్ లో పేదలకు ఇండ్లపట్టాలు అందసి, ఇండ్ల నిర్మాణాలను పూర్తిచేసి పేదలకు అందసిన మహనీయుడని కొనియాడారు. ఆ మహనీయుడి వర్ధంతి నిర్వహించుకోవడం పాపిరెడ్డి నగర్ ,రాజీవ్ గృహకల్ప ,రాజీవ్ స్వగృహ, సురభి కాలనీ వాసుల కర్తవ్యమని ఎల్లప్పుడూ ఆరాధ్య దైవంగా కొలుచుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లింగారెడ్డి, రాంబాబు, ఎమ్.రమేష్ ,కే. రమేష్ , వేణుగోపాల్ రెడ్డి. ఎస్ పీ.రెడ్డి ,రమణయ్య , ఎమ్. కొండల్ రెడ్డి , కుమార్ గుప్త , ప్రవీణ్ గుప్త ,కాశినాథ్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# పర్సనాలిటీ డెవలప్మెంట్ మరియు స్టడీ మోటివేషన్ సెమినార్

పెద్దపులి నాగారం గ్రామ పెద్దలందరికీ ఆహ్వానం
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 28 చిక్కిరి శ్రీకాంత్




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో ఆదివారం 29 తారీకు రోజున మాజీ ఎంపీటీసీ ఎంపీపీ కుండే వెంకటేష్ ఫామ్హౌస్ దగ్గర ఈ యొక్క కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు నిర్వహించడం జరుగుతుంది కాబట్టి గ్రామంలో ఉన్న పూర్వ విద్యార్థులు ఇప్పుడు చదివే విద్యార్థులు 9 10 ఇంటర్ డిగ్రీ చదివే విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా 10 గంటలకు కుండే వెంకటేష్ ఫామ్ హౌస్ దగ్గరికి రావాల్సిందిగా కోరుతున్నాం గ్రామ పెద్దల సహకారం మేరకు సహాయ సహకారాలతో ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది కాబట్టి పెద్ద ఎత్తున వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం గ్రామ పెద్దలు అందరికీ ఆహ్వానం పలుకుతూ.... మరియు పూర్వ విద్యార్థులు కూడా పెద్ద ఎత్తున వచ్చి ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం......

# వినియోగదారుల మన్ననలను పొందాలి

చివ్వెంల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్ రెడ్డి
చివ్వెంల బైపాస్ సమీపంలో బి,వీరాచారి ఫ్యామిలీ దాబా ప్రారంభం
ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్ 28) సూర్యాపేట:




భోజన ప్రియుల కు నాణ్యమైన రుచికరమైన, వెజ్, నాన్ వెజ్ ఆహారాన్ని అందించి వారి మన్నలను పొందాలని చివ్వెంల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లాలోని చివ్వెంల మండల కేంద్రం లోని బైపాస్ సమీపంలో సువిశాలమైన ప్రాంగణంలో భోజన ప్రియులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వాకులు బి, శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బి,వీరాచారి ఫ్యామిలీ దాబాను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. భోజన ప్రియులకు అనుగుణంగా నాణ్యత తో కూడిన అన్ని రకాల ఆహార పదార్థాలు అందించి వ్యాపారంలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డి పిఏ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు నెమ్మాది భిక్షం, రౌతు నరసింహారావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఉప్పల ఆనంద్, ఐదవ వార్డ్ కౌన్సిలర్ భాషా, నంద్యాల సోమిరెడ్డి, ఎల్, ఎన్, రావు, శ్రీనివాసరావు, యాదగిరిరావు, మిర్యాల గోవిందరెడ్డి, అమర గాని అబ్బుల్, మాజీ సర్పంచ్ శ్రీరాముల వెంకన్న, నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# సిఎంఆర్ బియ్యం డెలివేరివేగం పెంచాలని అదనపు కలెక్టర్ నగేష్.




ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిది):

శనివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో సిఎంఆర్ బియ్యం డెలివేరి పురోగతి పై జిల్లాలని రైస్ మిల్లర్స్ తో అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మిల్లర్లు వానాకాలం 2023-24 బియ్యం డెలివేరిని ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోపల 100% పూర్తి చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. యాసంగి 2023-24 సీజన్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి 2,52,013 మెట్రిక్ టన్నుల ధాన్యం జిల్లాలోని 67 రైస్ మిల్లులకు కేటాయించటం జరిగిందని, ఇందుకు గాను 1,70,856 మెట్రిక్ టన్నుల బియ్యం ప్రభుత్వానికి అందజేయాల్సి ఉంది అని తెలిపారు. ఇందులో ఈ రోజు నాటికి 99,339 మెట్రిక్ టన్నుల బియ్యం ప్రభుత్వానికి మిల్లర్లు అందజేశారని, ఇప్పటికే 58% టార్గెట్ పూర్తి చేశారని, మిగిలిన 42% టార్గెట్ పూర్తి చేయటానికి 71,517 మెట్రిక్ టన్నుల బియ్యం గడువులోపల ప్రభుత్వానికి అందజేయాలని రైస్ మిల్లర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు గాను ప్రభుత్వం 25-జనవరి, 2025 నాటికి 100% టార్గెట్ పూర్తి చేయాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశం లో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ చంద్రపాల్ జిల్లా మేనేజర్, పౌర సరఫరాల హరికృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి సురేశ్ రెడ్డి, జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు చంద్రపాల్ మరియు జిల్లా రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫారసుతో మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం గ్రామానికి 7%ఒ%8 వార్డులకు చెందిన ఎర్ర నర్సింహకు 33,000 వేల రూపాయలు, పాశం నరసింహ కు 11వేల రూపాయల చెక్కులను చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి,స్థానిక కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ పాశం సంజయ్ బాబు తో కలిసి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గం లో ప్రత్యేక చొరవతో హాస్పిటల్ లో సొంత ఖర్చులతోవైద్యం చేయించుకున్న ప్రతి ఒక్కరికి సీఎం సహాయనిధి ద్వారా సహాయం అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పాశం శ్రీనివాస్, నందగిరి యాదయ్య మాజీ ఉప సర్పంచ్ గొడుగు లక్ష్మయ్య,నందగిరి వెంకటయ్య గుండెబోయిన నరసింహ, మునుకుంట్ల మల్లేశం గౌడ్, బద్రి బాలరాజ్, పాశం లింగస్వామి, కాసర్ల విష్ణువర్ధన్ రెడ్డి, నారగోని శంకరయ్య, కడుపు వెంకటేశం, ఎర్ర అజయ్, పాశం రవి, ఎర్ర శ్రీధర్ ఎర్ర దిలీప్, ఎర్ర శ్రావన్ తదితరులు పాల్గొన్నారు,





# అయ్యప్ప స్వామి ఆశీర్వాదం ప్రతి ఒక్కరు పొందాలి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

చౌటుప్పల్ శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో అయ్యప్ప దీక్ష మాలధారణ స్వాముల నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం లో భాగంగా శనివారం 38వ రోజు కార్యక్రమం నిర్వహించిన మీసాల మల్లయ్య - యాదమ్మ దంపతులు వారి కుటుంబ సభ్యులు అన్నప్రసాదం నిర్వహించడం జరిగింది వారికి వారి కుటుంబానికి అష్ట ఐశ్వర్యాలు ఆయిారు ఆరోగ్యాలు ప్రసాదించాలి కోరుతూ అయ్యప్ప స్వామినీ మనసారా కోరుకుంటున్నాం.ఈ కార్యక్రమంలో అన్నదానం నిర్వాహకులు తొర్పునురి నరసింహ గౌడ్ సన్నిధానం గురుస్వాములు చెరకు అశోక్ గౌడ్ చెవగొని మహేష్ గౌడ్ సొవ్వాజు మల్లేష్ చారి కళ్లెం నాగరాజు గౌడ్ బత్తుల మల్లేష్ గౌడ్ చెరకు రాము గౌడ్ మారగొని గణేష్ గౌడ్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ ఉప్పుగుల శ్రీశైలం పోల్దదాస్ రాజు పాశం భారత్ మేకల అనిల్ మీసాల శ్రీకాంత్ మార్గం శేఖర్ శివయ్య మోహన్ కృష్ణ శివ చారి మాదగోని స్వామి సన్నిత్ చారి అప్పిడి శేకర్ రెడ్డి గంట నరేందర్ తిగుళ్ళ ప్రవీణ్ బాలగొని శ్రీకాంత్ బోస్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర కులస్తుల హక్కుల కోసం కృషి చేస్తాను

-బోదాసు శ్రీనివాస్ ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం యువజన నూతన కమిటీ రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ గా బోదాసు శ్రీనివాస్ నియామకం.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం వడ్డెర కులస్తుల హక్కుల సాధనకు కృషి చేస్తానని, వడ్డెరల సంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తామని అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమితులైన బోదాసు శ్రీనివాస్ తెలిపారు. శనివారం అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ ల ఆదేశాల మేరకు రాష్ట్ర యువజన కార్యనిర్వాహక అధ్యక్షుడుగా బోదాసు శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా యువజన అధ్యక్షులుగా చల్వ మురళిలను నియమించారు.వారికి నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బోదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ.. వడ్డెర కులస్తుల సంక్షేమం కోసం వారి హక్కుల సాధనకు తనవంతుగా కృషి చేస్తానని అవకాశమిచ్చిన రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ మహిళా అధ్యక్షురాలు వేముల తిరుమలా దేవి, జాతీయ యువజన అధ్యక్షులు మంజుల రమేశ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కుంచపు రమా, రాష్ట్ర ఉపాధ్యక్షులు మంజుల హనుమయ్య, రాష్ట్ర కార్మిక విభాగం సాతాల గోపాల్, రాష్ట్ర కార్మిక విభాగం ప్రధాన కార్యదర్శి ఈడగోటి నగేష్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఇరగదిండ్ల వెంకటేష్, సాతాల హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# పేదల జోలికొస్తే ఊరుకోం రియల్ ఎస్టేట్ వ్యాపారులకు హెచ్చరిక మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



హెచ్ఎండిఏ పరిధిలో ఎకరానికి ఒక గుంట చొప్పున ఇచ్చిన స్థలంపై రియల్ ఎస్టేట్ వ్యాపారుల కన్ను హెచ్చరించిన మాజీ మంత్రి ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 28 చిక్కిరి శ్రీకాంత్

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం ఫార్మా సిటీలో భూములు కోల్పోయిన వాళ్లకి హెచ్ఎండిఏ ద్వారా ఎకరానికి ఒక గుంట అంటే 121 గజాల చొప్పున గత ప్రభుత్వం కేటాయించిన విషయం తెలిసిందే,ఇప్పుడు వాటిపై కొందరి రియలేస్టేట్ వ్యాపారుల కన్నుపడింది రైతులను మబ్బేపెట్టి అతితక్కువ ధరలకు నోట్రీ ద్వారా కొనుగోలు చేస్తున్నరనే విషయం తెలిసి మండిపడ్డారు మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు " పి.సబితా ఇంద్రారెడ్డి ," ఇలా జరుగుతుందని తెలిసే రైతులకు ప్లాట్ల పట్టాలు ఇచ్చి నెంబర్ కేటాయించలేదని అన్నారు.రైతులు దయచేసి ప్లాట్లను దళారులకు అమ్మవద్దని కోరుతూ ఇంకొంతకాలం ఆగితే ధరలు పెరిగే అవకాశముందని ఇకముందు ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలకు పెంచాలి గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి
ప్రజా గొంతుక డిసెంబర్ 28 అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి



ములకలపల్లి మండలంలో గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు,ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఎస్కే జబ్బర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికుల టోకెన్ సమ్మె రెండో రోజు సంఘీభావంగా సిపిఐ,తెలుగుదేశం,పార్టీలు మద్దతు తెలియజేయి సిపిఐ నాయకులు నరాటి రమేష్,తెలుగుదేశం పార్టీ నాయకులు చల్లా వెంకటేశ్వర్లు,మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల పోరాటానికి మా మద్దతు పూర్తిగా ఉంటుందని తెలియజేశారు.అనంతరం ఎంపీడీవో ఆఫీసు ముందు ధర్నా నిర్వహించి ఎంపీడీవో జి.రేవతి కి డిమాండ్లతో కూడిన మెమొరండం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.రెండో పిఆర్సి పరిధిలోకి గ్రామపంచాయతీ కార్మికులను తీసుకురావాలని డిమాండ్ చేశారు.గత 5-6 నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.గ్రీన్ అంబాసిడర్లుగా మహిళలను తీసుకొని గ్రీన్ అంబాసిడర్ ను తొలగించే ప్రయత్నం మానుకోవాలని డిమాండ్ చేశారు.మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్మిక సమస్యలను పరిష్కరించని ఎడల 2025 జనవరి 4 తేదీ తర్వాత నిరవధిక సమ్మెకు సిద్ధం అవుతావని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల కార్యదర్శి గంటా శ్రీనివాసరావు,వర్క రుక్మధరావు,ఏఐటీయూసీ మండల నాయకుడు గద్దల మహేష్,వాంకుడోత్ వీరు,నాయకులు బైటి అశోక్,పోక్కిలి నరేష్,ఒగ్గేల దారయ్య,గుగులోతు శంకర్ వెలకం రాఘవులు,బొమ్మగాని శంకర్,అనిల్,చాప వెంకటేష్,కణితి చిట్టిబాబు,పద్దం రమేష్,కొర్రి వీరాస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ ఎండి విపి. గౌతమ్ ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:





ఇందిరమ్మ ఇళ్ల సర్వే పగడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశిస్తూ, ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఇండ్లు ఇప్పిస్తామని దగా చేసే దళారుల చేతిలో మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ ఎండి విపి.గౌతమ్ ప్రజలకు సూచించారు. శనివారం నాడు దుమ్ముగూడెం మండలంలోని డి. కొత్తగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు చేసుకున్న గ్రామస్తులతో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేపై దరఖాస్తుదారులకు ముందస్తు సమాచారం అందించాలని, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకునే గ్రామస్తులు తప్పనిసరిగా వాటికి సంబంధించిన డాక్యుమెంట్లు సర్వేకు వచ్చే అధికారులకు అందించి ఏమైనా సందేహాలు ఉంటే అడిగి తెలుసుకుని తప్పులు లేకుండా దరఖాస్తులు అందించాలని అన్నారు. సంబంధిత సర్వే అధికారులు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు వారికి అప్పగించిన లక్ష్యం మేరకు పూర్తి చేయాలని, అవసరమైతే అదనపు లాగిన్లు రూపొందించుకోవాలని అన్నారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు వారి దరఖాస్తు ద్వారా వారి ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితిగతులు పూర్తిస్థాయిలో తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేసి డాక్యుమెంటేషన్ ప్రకారము యాప్ లో ప్రతి కాలం సరిగ్గా పూరించి ఎటువంటి తప్పులు లేకుండా పూర్తి స్థాయిలో డాక్యుమెంటేషన్ చేయాలని, దరఖాస్తుదారులకు తప్పనిసరిగా డాక్యుమెంటేషన్ చేసిన వివరాలు వారికి తెలియజేయాలని ఆయన అన్నారు. సర్వే అధికారులు తప్పనిసరిగా అర్హులైన ప్రతి కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అశోక్ కుమార్, ఎంపీ ఓ రామకృష్ణ, హౌసింగ్ పీడీ శంకర్, అరేయ్ వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ సెక్రటరీ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప దినంగా మౌనం పాటించిన క్రీడాకారులు క్రీడాభిమానులు.

జిల్లాలో అంగరంగ వైభవంగా రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు మొదలు. యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు.
ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిది)





శనివారం మెదక్ పట్టణంలో మహిళలకు అవుట్డోర్ స్టేడియంలో మరియు పురుషులకు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలు మొదలయ్యాయని యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు పేర్కొన్నారు.ఈ క్రీడా పోటీలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జిల్లాలో క్రీడా రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తూ ప్రతిభావంతులైన క్రీడాకారులను తయారు చేయాలని ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు పోవాలన్నారు ఇప్పటివరకు మొత్తం 21 జిల్లాలు క్రీడా పోటీలకు రిపోర్టు చేశాయని.336 మంది పురుషులు, 320మంది మహిళలు ఈ పోటీలలో పాల్గొన్నారు అని చెప్పారు. వీరితోపాటు 82 మంది వివిధ జిల్లాల జట్టు మేనేజర్లు, కోచ్ లు మరియు 25 మంది టెక్నికల్ అఫీషియల్స్ 80 మంది వ్యాయామ ఉపాధ్యాయులు మరియు జిల్లా యువజన మరియు క్రీడా శాఖ సిబ్బంది మొత్తం 843 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అని చెప్పారు ఈ పోటీలు 31-12-2024. వరకు కొనసాగుతాయని, అన్నారు.ఈ కార్యక్రమంలో పిఈటి ల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాయకులు, సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి శ్యాంసుందర్ శర్మ, పరిశీలకుడు భరత్ కుమార్, %టా+ఖీ% కార్యదర్శి రమేష్, పీడీలు దాసరి మధు, దేవేందర్ రెడ్డి, అశోక్, ప్రతాప్ సింగ్ , రాజేందర్, చంద్రమోహన్, వినోద్, లతీఫ ఉంది సార్, మాలతి మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. గెలుపొందిన వారి వివరాలు పేర్కొన్నారు

మహిళల విభాగంలో ఫలితాలు

1.నిజాంబాద్ 11-0 కొత్తగూడెం పై గెలుపు
2. సిద్దిపేట్ 11-0 పెద్దపల్లిపై. గెలుపు
3. వరంగల్ 16-10 తో నల్గొండ పై గెలుపు
4. హనుమకొండ 13-02 ఓ హైదరాబాద్ పై గెలుపు,
5. రంగారెడ్డి 13-02 తో ఆసిఫాబాద్ బై గెలుపు
6. మహబూబ్నగర్ 10-00. జనగాంపై గెలుపు
7. జగిత్యాల్ 11-01 తో
8. మంచిర్యాల్ పై గెలుపు.

పురుషుల విభాగంలో

1. హనుమకొండ 15-0 తో రాజన్న సిరిసిల్లపై గెలుపు
2. మెదక్ 12-0 మేడ్చల్ పై గెలుపు
3. హైదరాబాద్ 2-0 తో మంచిర్యాలపై గెలుపు.

# మిస్ అయిన మొబైల్ సిఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ రికవరీ భాదితునికి అందించన జిల్లా అదనపు ఎస్.పి. అడ్మిన్ ఎస్.మహేందర్.

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది)







ఈ సందరరేగా మెదక్ జిల్లా అదనపు ఎస్.పి. అడ్మిన్,ఎస్.మహేందర్ మాట్లాడుతూ...అక్బర్ అలీ అనే వ్యక్తి మెదక్ మెదక్ పట్టణం కు చెందిన అతను, పట్టణంలోని కూరగాయల మార్కెట్ లో ఫోన్ పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ లో వచ్చి దరఖాస్తు ఇవ్వగా ఫోన్ నెంబర్ ను మరియు %×వీజు×% నంబర్ ను %జజు×=% పోర్టల్ నందు అప్లోడ్ చేయడం జరిగింది ఈ రోజున ఫోను దొరికిన అతని వద్ద నుండి రికవరీ చేసి సంబంధిత బాధితునికి అప్పగించడం జరిగింది.ఈసందరరేగా అడిషనల్ యస్పీ, మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే, లేదా గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన %జజు×=% (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చుని, ఒక వేల పోగొట్టుకున్న వ్యక్తులకు కంప్యూటర్ పర్నినం లేనియెడల ప్రతి పోలీసుస్టేషన్ లోఒక పోలీసు అధికారని ఈ %జజు×= జూశీఱఖ్రీ%కి భాద్యతాదికారి గా నియమించడం జరిగినది అని, అతనిని పోలీసు స్టేషన్ కు వెల్లి సంప్రదించిన అతను %జజు×= జూశీఱఖ్రీ% లో నిక్షిప్తం చేస్తాడు అని తద్వారా కోల్పోయిన ఫోన్ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మరియు ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని సూచించారు. ఈ ఫోన్ కనుగొనుటకు కష్టపడిన హెడ్ కానిస్టేబుల్ .%వీణ%.లాయక్ అలీ మరియు కానిస్టేబుల్ శ్రీ.మహేందర్ గౌడ్, ఈ సందరరేగా అబినందించినారు.

# నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పటిష్ట ప్రణాళిక నడుమ చర్యలు.

ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి. ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది):



శనివారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ నియోజకవర్గ అభివృద్ధిపై అదనపు కలెక్టర్ నగేష్, ముఖ్య ప్రణాళిక అధికారి , బద్రీనాథ్, ఈ.ఈ పి ఆర్ నరసింహులు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఎమ్మెల్సీ నియోజకవర్గ అభివృద్ధి నిధులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు ఎమ్మెల్సీ నియోజకవర్గ అభివృద్ధి నిధులతో పటిష్ట ప్రణాళికలతో అహర్నిశలు కృషి చేస్తున్నామని ఇందుకుగాను 2021- 22, 2022- 23 సంవత్సరము గాను 5 కోట్ల 60 లక్షల రూపాయల వ్యయంతో 94 పనులు చేపట్టడం జరిగిందని ఇందులో సిసి రోడ్లు, భవన నిర్మాణాలు ఉన్నట్లుగా చెప్పారు ఇప్పటివరకు 55 పనులు కంప్లీట్ చేయడం జరిగిందని, 24 పనులు వివిధ దశలో పురోగతిలో ఉన్నవని వివరించారు. పెండింగ్ పనులను వేగం పెంచాలని, వివిధ దశలలో పురోగతిలో ఉన్న పనులనువచ్చే జనవరి 2025 నెలాఖరు వరకు పూర్తి చేసే దిశగా లక్ష్యాలు కనుగుణంగా పనిచేయాలి అన్నారు. 2023-24 సంవత్సరమునకు 03 కోట్లు మంజూరైనవని ప్రభుత్వ మార్గదర్శకాలు వచ్చిన వెంటనే ప్రతిపాదన సిద్ధం చేసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.నియోజకవర్గంలో గ్రీన్ ఫండ్ కింద 62 లక్షల నిధులు మంజూరైనవని మెదక్ పట్టణంలో గాని, కుల్చారం మండలంలో నవగ్రహ వనం నక్షత్రవనం కార్యక్రమం అమలు చేయాలని ఆలోచనతో ముందుకు పోతున్నామన్నారు. నవగ్రహ వనం అనగా 9 గ్రహాలకు సంబంధించి వివిధ చెట్లు నాటేందుకు ప్రణాళికలు రూపొందించాలని, 21 నక్షత్రాలకు గాను చెట్లు నాటి వాటి పేర్లు బోర్డులతో సహా ఏర్పాటు చేయాలని వైకుంఠ రథాలు మంజూరు చేసేందుకు కూడా పునరా ఆలోచన చేస్తున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతుల కల్పనకు చిత్త శుద్ధితో కృషి..

పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు... ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





పెద్దపల్లి మండలంలోని చందపల్లి, హనుమంతుని పేట (రాంపల్లి) శివారులలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో కల్పించే మౌలిక వసతుల పనులను శనివారం మున్సిపల్ అధికారులతో మరియు స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ..గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా డబుల్ బెడ్ రూమ్ లో నిర్మాణాలు వదిలేశారని గుర్తు చేశారు. ఇప్పటికే రూ.4 కోట్లు కేటాయించి డ్రైనేజీలు, రోడ్లు, నీటి సంపులు, ఇతరత్రా మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ఇప్పటికే ఇట్టి పనులు ఒక కొలిక్కి వచ్చాయని, త్వరలో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ పనుల విషయంలో ఎలాంటి ప్రయత్నం లోపం గాని లేదని, పనులు నిరంతరం కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం మౌలిక వసతులను పూర్తిగా గాలికి వదిలివేసిందని చెప్పారు. లబ్ధిదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అలాగే రూ.5 లక్షల చొప్పున చెల్లించే ఇందిరమ్మ ఇండ్ల కేటాయించే కోసం రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. సర్వే ఇప్పటికే పూర్తి కావోస్తోందని చెప్పారు. నిరుపేదలకు మొదటి దశలో ఇండ్ల కేటాయింపు జరుగుతుందని చెప్పారు. సంవత్సరానికి నియోజకవర్గానికి 3,500 ల చొప్పున ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తుందని వివరించారు. దశలవారీగా అర్హులైన అందరికీ ఇండ్లు కేటాయిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఎ.ఈ, విద్యుత్ అధికారులు , ఏఎంసీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, పట్టణ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు మరియు డబుల్ బెడ్ ఇండ్ల లబ్ధిదారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక
ఆదివారం29 డిసెంబర్2024

# జాతర గోడ పత్రికలు ఆవిష్కరించిన తాసిల్దార్

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



దుమ్ముగూడెం గ్రామంలో ఫిబ్రవరి మూడవ తారీకు నుంచి జరగబోయే శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతర మహోత్సవ గోడపత్రికలను దుమ్ముగూడెం మండల తహసిల్దార్ ఎం అశోక్ కుమార్ శనివారం ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ముందుగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి జాతర పనుల గురించి అడిగి తెలుసుకుని, ఆలయ ప్రాంగణంలోని మరుగుదొడ్లు, మంచి నీటి సదుపాయం, మొక్కలు పెంపకం, వంట షెడ్ నిర్మాణం, మొక్కులు చెల్లించు స్థలం, తలనీలాలు ఇచ్చే ప్రదేశం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించు కళావేధిక, తదితర ప్రదేశాలు పరిశీలించారు, ఈ సందరరే గా తహసీల్దార్ మాట్లాడుతూ, అమ్మలగన్న అమ్మ మన ముత్యాలమ్మ అమ్మవారు, ఎంతో చరిత్ర కలిగిన అమ్మవారి జాతర కార్యక్రమాలు చాలా భారీగా నిర్వహిస్తున్నారని, 9 రోజులు జరుగు జాతర లో ఏటువంటి, అవాంచనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని, 9 రోజులు అన్నదాన కార్యక్రమం నిర్వహించుట చాలా గొప్ప విషయం అని కొనియాడారు. జాతర కి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్టీరింగ్ కమిటీ సభ్యులు కెల్లా, వేణు గోపాల్, మొసలి, రాంబాబు, పాలక వర్గం గొర్స, అశోక్ కుమార్, తాళ్లపూడి, నాగేశ్వరరావు, మామిడి, గణేష్, కరుకు, మల్లూరు, కాంగ్రెస్ పార్టీ మీడియా %డ% కమ్యూనికేషన్స్ జిల్లా కన్వీనర్, కనుబుద్ది,దేవా, ప్రేమ్, హుస్సేన్ అహ్మద్, పవన్ రెడ్డి, దుర్గారావు, శివ, త్రినాధ్, వివిధ తాత్కాలిక కమిటీలు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం వాటా కోసం సత్యాగ్రహ దీక్షకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ లకు 42 శాతం వాటా కల్పించాలని జక్కని సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏకాశిల పార్క్ వద్ద నిర్వహించిన సత్య గ్రహ దీక్ష కు మద్దతు తెలిపిన మండలి ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనచారి,తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్. ఈ విధంగా నరేందర్ మాట్లాడుతుఈ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు చాలా అన్యాయం చేసింది.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో బీసీ లను మొత్తం తొక్కబడుతున్నాయి.గత ప్రభుత్వం 50 శాతం బీసీలకు రిజర్వేషన్లుఇచ్చి న్యాయం చేసింది.ఈ యొక్క కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే అన్నట్లు ఉంది ఈ ప్రభుత్వం అభివృద్ధి.బీసీ గురుకులాల కూడా చాలా అన్యాయం జరుగుతుంది.బీసీ లకు న్యాయం జరిగే వరకు ఎక్కడికి అయినా పోరాడ్తామ్ అని ఈ విధంగా నరేందర్ పేర్కొన్నారు.

# ముందస్తూ చర్యలతో వరంగల్ కమిషనరేట్‌లో నేరాల అదుపు

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



నేరాల నియంత్రణలో భాగంగా పోలీసులు తీసుకున్న ముందస్తూ చర్యలతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది నేరాలు అదుపులో వుండటంతో పాటు తగ్గ ముఖం పట్టినట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ మీడియా సమావేశంలో తెలియజేసారు. పోలీస్ కమికషనర్ వరంగల్ పోలీస్ కమిషనరేట్ 2024 సంబంధించి క్రైమ్ రౌండప్ మీడియా సమావేశాన్ని శనివారం కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. వరంగల్ కమిషనరేట్ పోలీసులు ముందస్తూ ప్రణాళికలు, సమాచారంతో నేరాలను పూర్తి స్థాయిలో నియంత్రించడం జరిగిందని. ముఖ్యంగా పోలీసులు నేరాలను కట్టడి చేయడంతో పాటు, నేరస్తులను పట్టుకోవడంలో సాంకేతిక పరిజ్ఞానం కీలకంగా మారిందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ గత ఏడాదితో పాటు ప్రస్తుత ఏడాది జరిగిన నేరాలకు వ్యత్యసాలను పోలీస్ కమిషనర్ మీడియా ప్రతినిధులకు వివరించారు. ఇందులో ప్రధానంగా ప్రస్తు త సంవత్సరం 14,406 కేసులు నమోదు కాగా గత ఏడాది కన్న 3.21 శాతం కేసులు తక్కువగా నమోదు కాబడ్డాయని. అదే విధంగా గత సంవత్సరణ గణాంకాల అధారంగా చేసుకోని ప్రస్తుత సంవత్సరంలో హత్య లు 16.67 శాతం తగ్గాయని, అలాగే ఆస్తినేరాలకు సంబంధించి స్వల్పంగా 2.23 శాతం తగ్గడంతో పాటు 11 కోట్ల81 లక్షల రూపాయల విలువ గల చోరీ సోత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు వరంగల్ కమిషనరేట్ పోలీసులు వివిధ రాష్ట్రాలకు చెందిన 18 అంతరాష్ట్ర దొంగలను అరెస్టు చేయడం జరిగిందని. మహిళలపై నేరాలకు సంబంధించి 11 శాతం, మోసాలు 16 శాతం, అపరహణ 7.45 శాతం చోప్పున గత సంవత్సరం కన్నా తక్కువ కేసులు నమోదయినాయి. అలాగే పోలీసులు తీసుకున్న ప్రత్యేక చోరవ వలన ఏడాది రొడ్డు ప్రమాదాలను నివారించడంలో కమిషనరేట్ పోలీసులు విజయం సాధించారు. ఇందులో గతే ఏడాది 1558 రోడ్డు ప్రమాదాలు జరగగా, ప్రస్తుత సంవత్సరంలో 1434 రోడ్డు ప్రమాదాల కేసులు నమోదయినాయని, అలాగే ఈ రోడ్డు ప్రమాదాల్లో గత సంవత్సరం 499 మంది మరణించగా, ఈ ఏడాది 417 మంది మరణించారు. గత సంవత్సరం కన్నా 12.30 శాతం తక్కువగా రోడ్డు ప్రమాదాల కారణంగా సంభవించే మరణాలు తగ్గించబడ్డాయని. సైబర్ నేరాలకు సంబంధించి 772 కేసులు నమోదు కావడంతో పాటు సైబర్ నేరాగాళ్ళ నుండి సుమారు ఒక కోటి 30 లక్షల రూపాయలను తిరిగి స్వాధీనం చేసుకోబడిరదని. మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా పోలీసులు తీసుకున్న చర్యల్లో భాగంగా 147 కేసుల్లో సుమారు 2కోట్ల 63లక్షల రూపాయల విలువ గల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకోవడంతో పాటు 321మంది నేరస్తులు అరెస్టు కాబడ్డారు. నేరాలకు సంబంధించి పోలీసులు న్కెపుణ్యంతో కూడిన దర్యాప్తు చేయడంతో పాటు తగిన సాక్ష్యాధారాలు కోర్టుకు సమర్పించడంతో 2462 మందిపై నేరాలు నిరూపణ కావడంతో శిక్షలు విధించబడ్డాయి. ఇది గతే ఏడాది కంటే 42 శాతం ఎక్కువగా నమోదయిందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.ఈ సమావేశంలో ఈస్ట్‌జోన్ డిసిపి రవీందర్, ఎ.ఎస్పీ మనాన్ భత్, అదనపు డిసిపి రవి, ఎసిపిలు జితేందర్ రెడ్డి, దేవిడ్‌రాజు, ఇన్స్‌స్పెక్టర్లు శ్రీనివాస్, కరుణాకర్ పాల్గోన్నారు.



# చాకరిమెట్ల ఆలయంలో మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ పూజలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 28 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం, చిన్న గొట్టుముక్కల గ్రామ సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న చాకరిమెట్ల శ్రీ సహకారం ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరుపగా, కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్ దంపతులుపాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం హెూమంలో పాల్గొన్నారు.



# పాటల సీడీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాయిని

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

ఈ రోజు పశ్చిమ నియోజకవర్గ క్యాంపు కార్యలయంలో శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి పట్ల గాయకులు పొరానంది రమేష్ మరియు గద్దర్ సంబన్న నేత్రుత్వంలో టీపీసీసీసభ్యులు శ్రీ బత్తిని శ్రీనివాస్ రావు,మాజీ కార్పొరేటర్ అబూబాకర్ నిర్మించిన "అభివృద్ధి పాట " సీడీ ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు ఈ. వి శ్రీనివాస్ రావు,సీనియర్ నాయకులు బర్ల యాకుబ్, గాజుల గోవర్ధన్, ఎం.వి రాజు, దేవేందర్, రాజమౌళి మరియు కళాకారులూ తదితరులు పాల్గొన్నారు.

# నల్లమల్ల ఫారెస్ట్ లో పెద్దపులి కలకలం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



నల్లమల ఫారెస్ట్‌లో పెద్దపులి సంచరిస్తున్న వీడియో కలకలం రేపింది. శ్రీశైలం ఘాట్ రోడ్డులోని టైగర్ సఫారీలో కొందరు వ్యక్తులు ప్రయాణిస్తున్నారు.మన్ననూరు-శ్రీశైలం ఘాట్ రోడ్డులోని ఫరహాబాద్ వద్దకు రాగానే అకస్మాత్తుగా ఓ పెద్దపులి ఫారెస్ట్ లో తిరుగుతూ వారి కంటపడింది. ఇది చూసిన ప్రయాణికులు బెంబేలెత్తిపోయారు. ఆ ప్రయాణికులు పెద్దపులిని వీడియో రికార్డ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో నల్లమల్ల అడవిలో పెద్దపులి గంభీరంగా తిరుగుతున్న వీడియో నెట్టింట వైరల్ గా మారింది. దీనిపై ఇటీవల తెలంగాణలో పులుల దాడులలో చాలామంది గాయపడ్డారని, అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని పెద్ద పులి జనావాసంలోకి రాకుండా చూడాలని కోరుతున్నారు. అంతేగాక శ్రీశైలం ఘాట్ రోడ్డులో హెచ్చరికలు జారీ చేసి ఎటువంటి ప్రమాదం జరగకుండా చూడాలని సూచిస్తున్నారు.

# నాగార్జున సాగర్ డ్యాం వద్ద హైడ్రామా.....

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నాగార్జునసాగర్ నియోజకవర్గం: డిసెంబర్: 28

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ డ్యాం వద్ద సీఆర్పీఎఫ్ బలగాల భద్రతను తొలగించిన కేంద్రం....కేంద్రం ఆదేశాలలో డ్యాం దగ్గరి నుంచి వెళ్లిపోయిన తెలంగాణ పరిదిలో విధులు నిర్వహించిన సీఆర్పీఎఫ్ సిబ్బంది....సీఆర్పీఎఫ్ బలగాల ఉపసంహరణ కు అంగీకరించని ఏపి అధికారులు...తెలంగాణ పరిది నుంచి వెళ్లిపోయిన సీఆర్పీఎఫ్ బలగాలను మళ్ళీ రప్పిస్తున్న టీఎస్ అధికారులు...




# గ్రామాల అభివృద్ధి యే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం.....

## బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నిధులతో బచ్చన్నపేట మండలంలోని ఎద్దు గూడెం లో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చెయ్యాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి కి చెప్పిన వెంటనే ఆయన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు స్పందించిన ఆయన వారి నిధులతో లైట్లను ఏర్పాటు చేసారు. సందర్భంగా బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎద్దు హరీష్ ఎంపీ చామల కిరణ్ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గార్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ లైట్లను శనివారం మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకన్న తో కలిసి ప్రారంభించారు. అనంతరం బీడీ కాలనీలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎద్దు హరీష్, నాయకులు ఎండి మసూద్, జిల్లా సందీప్, జ్యోతి భాస్కర్,నీల రమేష్,హరికృష్ణ,యూత్ నాయకులు అఖిల్ మాల,మహేందర్,అభి,శ్రీశైలం, సతీష్,సందీప్,కృష్ణకాంత్,రాజు,సంపత్,లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ గేమ్ పేరుతో భారీ మోసం.



ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి పెద్దపల్లి జిల్లాకు చెందిన ఒక వ్యక్తి 1,36,96,290 రూపాయలు మోసపోయినని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో ఈనెల 24వ తేదీన ఫిర్యాదు చేయగా డిజి.షికా గోయల్, రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఆదేశాల మేరకు రామగుండంసైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ డిఎస్పి యం.వెంకటరమణ , ఇన్స్పెక్టర్ జె. కృష్ణమూర్తి కేసు నమోదు చేసి,పరిశోదన ప్రారంబించి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడుని మంచిర్యాల బస్టాండ్ నందు పట్టుకొని విచారించగారామగుండం పట్టణానికి చెందినమహమ్మద్ అబ్దుల్ నయీం( 30)అని, ఎక్సైజు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడని తెలిపారు. నయీ%శీ% డఫాబెట్ ఆప్ ద్వారా డబ్బులు ఇన్వెస్ట్ చేస్తున్నా అని చెప్పి తనకు ఎక్కువ మొత్తం లో ప్రాఫిట్ వస్తాయని నమ్మించి తరచూ డబ్బులు వేయించుకొని వాటిని అతని అవసరాల కోసం వాడుకొన్నాడని, షేర్ మార్కెట్ లో కూడా డబ్బులు ఇన్వెస్ట్మెంట్ చేస్తే డబ్బులు బాగా వస్తాయని చెప్పి, డబ్బులు తీసుకున్నాడని బాధితుడు తెలిపాడని, నిందితుడిని అరెస్ట్ చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించినట్లు రామగుండంసైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ డిఎస్పి యం.వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఎవరు కూడా ఆన్లైన్ గేమ్స్, షేర్ మార్కెట్ ను నమ్మి మోసపోకూడదని, సులభంగా డబ్బులు వస్తాయని నమ్మి ఎటువంటి ఆన్లైన్ యాప్స్ లో డబ్బులు ఇన్వెస్ట్మెంట్ చేయకూడదని ,సైబర్ మోసాలకు గురవకుండా జాగ్రత్తగా ఉండాలి అని సూచించారు.

# ట్రాన్స్ జెండర్ల ఆధ్వర్యం లో ఘనంగా రోటి వేడుక



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లో ట్రాన్స్ జెండర్ల రోటీ వేడుకను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీనివాస కల్యాణ మండపంలో శుక్రవారం జరిగిన ఈ వేడుకలో వివిధ ప్రాంతాల నుంచి ట్రాన్స్ జెండర్లు హాజరయ్యారు. వారి సంప్రదాయ మురిగి మాత పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.తమ ఆచార, సంప్రదాయం ప్రకారం 41 రోజులపాటు మురిగి మాత దీక్షను చేపట్టిన అనంతరం ఈ పూజా కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించడం ఆనవాయితీగా తెలిపారు. సమాజంలో తమకంటూ ఓ ప్రత్యేక స్థానం కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ మురిగి మాత ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు.చర్లకు చెందిన రుచితా మాలిక్, అమూల్య నాయక్ నేతృత్వంలో ఈ వేడుక సాగింది. జానకీ మలకమ్మ ఆధ్వర్యంలో సంప్రదాయ పూజలు నిర్వహించారు.అనంతరం నృత్యాలతో సందడి చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను విజయవంతం చేయండి

## ప్రాముఖ్యత న్యాయవాది, కాంగ్రెస్ నాయకుడు కావలి గోవిందు నాయుడు



ప్రజా గొంతుక పెబ్బేరు పెబ్బేరు మండల పరిధిలోని వైశాఖ పురం గ్రామం యందు, ఇందిరమ్మ ఇండ్ల సర్వేలు గ్రామస్తులంత వినియోగించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రాముఖ్య న్యాయవాది, కావలి గోవిందు నాయుడు, గ్రామ ప్రజలను కోరినారు. ప్రజలు వారి ఆధార్ కార్డు, లేక కరెంటు బిల్లు లేక ఇంటి పన్ను ఆధారాలతో గ్రామపంచాయతీ కార్యదర్శిని కలిసి, పేరును నమోదు చేయించుకోవాలని, ఆయన కోరినారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే ఈనెల 31 తేదీ వరకు మాత్రమే ఉన్నందున, ఇల్లు లేని నిరుపేదలందరూ. వినియోగించుకోవాలని గోవిందు నాయుడు కోరారు. గ్రామంలో పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ వంశీనాథ్ గౌడ్, గ్రామపంచాయతీ సిబ్బంది. మీ ఇళ్ల దగ్గరికి వచ్చి మీ వివరాలను సేకరిస్తున్నారు. ప్రజలంతా అధికారులకు విన్నపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలంతా పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల టోకెన్ సమ్మె సందర్భంగా...

## జిల్లా కలెక్టర్ కి వినతి అందజేత



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:తెలంగాణ గ్రామ పంచాయితీ సిబ్బంది నందరినీ పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని, జీఓ నెం. 51ని సవరించాలి. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి. కేటగిరీల వారీగా వేతనాలను పెంచాలి. కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలి. బకాయి వేతనాల చెల్లించాలని తదితర సమస్యల పరిష్కారానికై గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్(జేఏసీ) అధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా డిశంబర్ 27-28 తేదిలలో రెండు రోజుల పాటు టోకెన్ సమ్మె పిలుపు నిచ్చింది . ఈ పిలుపులో భాగంగా మొదటి రోజు అన్ని మండల కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించడం జరిగింది. శనివారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈసందర్భంగా గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఖాజా లు మాట్లాడుతూ,,తెలంగాణ రాష్ట్రంలో 12,790 గ్రామ పంచాయితీల్లో సుమారు 60,000 మంది గ్రామ పంచాయితీ ఉద్యోగులు, కార్మికులు పని చేస్తున్నారు. గ్రామాలలో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధి లైట్లు, డంపింగ్ యార్డ్స్, హరితహారం, పల్లె పకృతి వనాలు, వైకుంఠధామాలు, డ్రైవర్లు, ఆఫీసు నిర్వహణ తదితర పనుల్లో వివిధ కేటగిరీల వారీగా పనులు చేస్తూన్నాం. గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి అంటువ్యాధులు, అనారోగ్యాలు రాకుండా ప్రజలకు సేవలందిస్తున్నారు. 2018 సం,,లో గత రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెం.51ని విడుదల చేసి సిబ్బంది వేతనాలను రూ.8,500/-లకు పెంచింది. వేతనాలు పెంచుతూనే పంచాయతీ కార్మికుల మెడకు ఉరితాళ్ళను బిగిస్తూ మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని ప్రవేశపెట్టింది. మల్టీపర్పస్ వర్కర్లుగా మార్చిన తరువాత ఎవరైనా ఏపనినైనా చేయాలనే నిబంధన పెట్టి కార్మికులపై ఒత్తిడి పెంచి బలవంతంగా పనులు చేయించడంతో అనేక మంది కార్మికులు ట్రాక్టర్ నడుపుతూ కరెంట్ సరఫరాలో పనులు చేస్తూ చనిపోయారని గత మూడు రోజుల క్రింద పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలంలో మల్టిపర్పస్ వర్కర్ కరెంట్ పోల్ ఎక్కి కింద పడడంతో కళ్ళు చేతులు విరిగి హాస్పిటల్ పాలు అయ్యారని అన్నారు.. ప్రమాదం జరిగిన కుటుంబాలకు ఇన్సూరెన్స్ కూడా నోచుకోని పరిస్థితి ఉందని వెంటనే ప్రభుత్వం స్పందించి పంచాయతీ కార్మికుల ను రెగులర్ చేసి మల్టిపర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో 2025 నూతన సంవత్సరం మొదటి వారంలోనే నిరవధిక సమ్మెకు వెళ్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు,

# ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు

## నిర్వహించిన...పోత్కపల్లి ఎస్సై డి. రమేష్ గౌడ్




ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటో డ్రైవర్లకు స్థానిక ఎస్సై డి.రమేష్ గౌడ్ శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లతో మాట్లాడుతూ,, ఆటోలకు సంబంధిత పేపర్స్ ఉండాలని ఆటోలకు బండి కాగితాలతో పాటు ఇన్సూరెన్స్ మొదలగు పేపర్లతో పాటు డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్సు ఇన్సూరెన్స్ ఉండాలని ఆటోలకు సీరియల్ నెంబర్లు ఉండాలని అదేవిధంగా కుటుంబ సభ్యులకు కూడా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని డ్రైవింగ్ చేసేటప్పుడు రోడ్డు టర్నింగ్ వద్ద వేగంగా పోవడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని డ్రైవర్లు డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని డ్రైవర్లకు సూచించారు.

# రాంగు రూట్లో వాహనాలు నడిపితే కఠిన చర్యలు...

## ట్రాఫిక్ ఎస్ఐ రవికాంత్



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని ట్రాఫిక్ ఎస్ ఐ రవికాంత్ అన్నారు, శనివారం సుల్తానాబాద్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో ట్రాఫిక్ సిఐ అనిల్ ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ చేపట్టారు... ఈ సందర్భంగా పలు వాహనాలను ఆపి, వాహనాల పత్రాలను పరిశీలించారు, రాంగ్ రూట్లో ప్రయాణాలు నేరమని , వాహనదారులు రాంగ్ రూట్లో దొరికితే కేసులు నమోదు చేస్తామన్నారు.. వాహనాలకు సంబంధించి అన్ని పత్రాలు కలిగి ఉండాలన్నారు, వాహనాలు నడిపేటప్పుడు మెల్లగా వెళ్లాలని, అతివేగంతో ప్రయాణిస్తే ప్రమాదాల బారినపడి కుటుంబ పరంగా , ఆర్థికపరంగా నష్టపోతారని అన్నారు , వాహనాలు జాగ్రత్తగా నడిపి గమ్యం చేరుకోవాలని వాహనదారులకు సూచించారు, ఎస్సై రవికాంత్ వెంట సిబ్బంది ఉన్నారు.

# ఆటో డ్రైవర్ ఆనంద్ ను సన్మానించిన..

## పోత్కపల్లి ఎస్సై రమేష్ గౌడ్




ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఓదెల మండలంలోని శానగొండ గ్రామానికి చెందిన రంగు ఆనంద్ గౌడ్ గత 27 సంవత్సరాలు గా ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నారు. నిత్యం పొత్కపల్లి టు జమ్మికుంట, కాల్వ శ్రీరాంపూర్ తదితర ప్రాంతాలకు ఆటో నడుపుతూ ఉంటారు. అయితే గత 16 ఏళ్ల నుండి తన ఆటోలో ఎక్కే వికలాంగులకు, వృద్ధులకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారు. విషయం తెలుసుకున్న పొత్కపల్లి ఎస్ఐ రమేష్ గౌడ్ ఆటో డ్రైవర్ రంగు ఆనంద్ గౌడ్ సన్మానించి అభినందనలు తెలిపారు.

# ప్రజా గొంతుక ఛానల్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం తెలంగాణ రాష్ట్ర ప్రజా గొంతుక న్యూస్ ఛానల్ యొక్క క్యాలెండర్ ను వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ,యువ నాయకులు జిల్లా సందీప్, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, మాజీ ఎంపిటిసి ఎండి మసూద్ లు నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న చిన్న పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రతి విషయాన్ని ప్రజలకు చేరవేస్తున్న విషయంలో ప్రజా గొంతుక న్యూస్ ఛానల్ యొక్క సేవలు గొప్పవని అన్నారు. బచ్చన్నపేట మండలంలో



ఎక్కడ ఇలాంటి సమాచారం ఉన్న గంటసేపట్లో ప్రజలకు వెబ్, యూట్యూబ్, ఆన్లైన్ పేపర్ ద్వారా సమాచారాన్ని ప్రజలకు అందిస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో మరింత ఈ సంస్థ యజమాన్యం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నీల రమేష్, నరేష్, అఖిల్ మాల ,అభివర్మ, చేవుల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.